

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



**విలేకరులు కావలెను**

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509




సంపుటి 10 | సంచిక 168 | కర్నూలు | మంగళవారం జూలై 15 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## నిరాశా నిస్పృహల్లో జగన్, వైకాపానేతలు

### అందుకే కారుకూతలు కూస్తున్నారు: దేవినేని

విజయవాడ,జూలై14((శ్రీచక్ర) : జగన్, వైసీపీ నేతలు తీవ్ర ఫస్ట్రేషన్‌లో ఉన్నారని.. అందువల్లనే రాష్ట్రంలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమ మహేశ్వరరావు మండిపడ్డారు. ఈ మేరకు జగన్ మోహన్ రెడ్డిపై దేవినేని ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌మోన్ రెడ్డి, వైసీపీ నేతలకు ఏం పోయే కాలం వచ్చిందని దుయ్యబట్టారు. పల్నాడు, బంగారుపాళ్యం, గుడివాడ వంటి ఘటనలు జగన్ కుతంత్రాల్లో భాగమే అని ఆరోపించారు. అహంకారం, మదం, ఒళ్ళు బలుపుతో చంద్రబాబు నాయుడు వయస్సుపై, స్పీకర్ అయ్యన్న, కొల్లు రవీంద్రలపై పిచ్చికూతలు కూస్తున్నారని మండిప



డ్డారు. వైసీపీ నేతలకు ప్రజల్లోకి వెళ్లే దమ్ము ధైర్యం లేక పార్టీ మీటింగ్‌లు, ప్రెస్‌మీట్‌లు పెట్టి పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. ఇటు-వంటి మాటలు మాట్లాడి జైల్లో పెడితే సానుభూతి పొందవచ్చు అని అనుకుంటు-న్నారన్నారు. ఇటు-వంటి వ్యాఖ్యలపై సంబంధిత శాఖల పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతిలో కొత్త బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు- శుభసూచకమన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు.

# జలవివాదంపై కేంద్రం చొరవ

### ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ
### చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
### నేడు ఢిల్లీ వెళ్లనున్న ఏపి సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ/అమరావతి,జులై14(శ్రీచక్ర) : ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా



భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది. మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్. యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె. కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు. పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం.

## పేర్ని నాని వ్యాఖ్యలు దుర్మార్గం

### రాష్ట్రం కోసం కష్టపడుతున్న బాబును కించపరుస్తారా
### రాష్ట్రాన్ని గంజాయినుంచి విముక్తం చేస్తున్నం
### అరకు కాఫీకి అంతర్ఆజతీయ ఖ్యాతికి కృషి
### మీడియా సమావేశంలో హోంమంత్రి అనిత వెల్లడి




అమరావతి,జూలై14(శ్రీచక్ర) ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి అనిత ఘాటుగా స్పందించారు. రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకురావడానికి రోజూ 18 గంటలు కష్టపడుతున్న వ్యక్తిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారంటూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరికి ఆదర్శంగా ఉండాలి కానీ.. ఇలాంటి పదాలు మాట్లాడకూడదని హితవుపలికారు. ఇకపోతే గతంలో ఏపీ ఓ గంజాయి హబ్‌గా ఉండేదని హోంమంత్రి వంగలపూడి అని అన్నారు. సోమవారం నాడు హోంమంత్రి అనిత సచివలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పేవారని.. అయితే గత ఏడాది కాలంగా తాము చేసిన కృషి కారణంగా రాష్ట్రంలో గంజాయిని నియంత్రించగలిగామన్నారు. గతంలో అరకు, పాడేరు ప్రాంతాలు గంజాయి హబ్‌గా ఉండేవని.. ప్రస్తుతం అరకు అంటే కాఫీ గుర్తొచ్చేవిధంగా మార్చివేసినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అరకును కాఫీ బ్రాండ్‌గా తీర్చిదిద్దినట్లు- చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ టీమ్ కలిసి పనిచేసి మార్పును తీసుకొచ్చాయని వివరించారు. పార్లమెంట్ వంటి ఉన్నత స్థానాల్లోనూ అరకు కాఫీని ప్రమోట్ చేయగలిగినట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఈగల్ పేరును సూచించారు. ఈగల్ టీ-మ్ సభ్యులు సమర్థంగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా టీ-మ్‌లు ఏర్పాటు- చేసుకొని గంజాయిపై ఉక్కుపాదం మోపాం అని హోంమంత్రి అనిత వివరించారు. ఈగల్ స్థాపించినప్పటి నుంచి రవికృష్ణను డైరెక్టర్‌గా చేసి వర్క్‌ను ప్రారంభించామన్నారు. వైజాగ్ , విజయవాడ, రాజమండ్రిలో మూడు ఈగల్ టీంలు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. ఏజెన్సీ నుంచి వచ్చే రూట్లలో సీసీ కెమెరాలు, చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈరోజుకు 831 గంజాయి కేసులు నమోదు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో స్కూలు బ్యాగుల్లోకి గంజా ప్యాకెట్‌లు వెళ్లిపోయాయని హోంమంత్రి విమర్శించారు. నాటి నుంచి నేటి వరకు కూడా ఒక యజ్ఞం తరహాలో గంజాయి నిర్మూలనకు పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ఈగల్ టీంలు రోజుకు ఒక్కచోట అయినా క్లాస్‌లు ఏర్పాటు చేశారన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని ఈగల్ టీం ప్రారంభించిందని చెప్పారు. క్యాట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థలకు సమీపంలో 100 మీటర్ల వరకు పొగాకు సంబంధిత వస్తువులు అమ్మకూడదని చెపుతున్నారన్నారు. మెడిసిన్‌లు, వైట్‌నర్, ఇంజక్షన్‌లు వాడుతున్నారని ఆపరేషన్ గరుడలో భాగంగామెడికల్ షాపులపై దాడులు చేశామన్నారు. ప్రిస్క్రిప్షన్‌లు లేకుండా అమ్మకుండా చూడాలని మెడికల్ షాపు యజమానులకు చెప్పామని తెలిపారు. గంజాకంటే వేరే పంటలు పండిస్తే అంతకు మించి డబ్బులొస్తాయని చెప్పి 40 లక్షల ప్రత్యామ్నాయ మొక్కలను పంపిణీ చేశామని వెల్లడించారు. 20 వేల ఎకరాల్లో ఉండే గంజాయిని ఇప్పుడు 90 ఎకరాల్లో కూడా లేకుండా చేశామని... జీరో కల్టివేషన్‌కు తీసుకువచ్చామని చెప్పారు. సిల్వర్ ఓక్‌కు మూడు సంవత్సరాలు పడుతుందన్నారు. వాటి మధ్య ఇంటర్ క్రాప్‌లను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. 2024 నాటికి 68,620 కిలోలు గంజాయిని నాశనం చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## అశోకగజపతిరాజుకు చంద్రబాబు శుభాకాంక్షలు

### గవర్నర్‌గా నియమించినందుకు రాష్ట్రపతి, ప్రధానిలకు కృతజ్ఞతలు


అమరావతి,జూలై14(శ్రీచక్ర) గోవా గవర్నర్‌గా నియమితులైన తెదేపా సీనియర్ నేత అశోక్ గజపతిరాజుకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. గవర్నర్‌గా ఆయన నియామకం ఏపీ ప్రజలకు గర్వకారణమన్నారు. గవర్నర్‌గా అశోక్‌ను నియమించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును , ప్రధాని మోదీకి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్‌గజపతి విజయవంతంగా పదవీకాలం పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అశోక్ గజపతిరాజుకు మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. ఆయనకు



ఈ గౌరవాన్ని అందించిన రాష్ట్రపతి, ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో గవర్నర్ పదవికి అశోక్ గజపతి వన్నె తెస్తారని విశ్వసిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. స్పీకర్ అయన్నపాత్రుడు కూడా అశోక్ గజపతికి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌గా తన విధుల నిర్వహణలో అశోక్ గజపతి రాజు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## మామిడికాయల లారీ బోల్తా

### తొమ్మిది మంది దుర్మరణం
### గటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి




అన్నమయ్య జిల్లా,జూలై14(శ్రీచక్ర), ) : అన్నమయ్య జిల్లాలో అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బోల్తా పడి తొమ్మిది మంది మృతిచెందారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లాలోని రెడ్డిపల్లె చెరువుకట్టపై చోటుచేసుకుంది. రాజంపేట నుంచి రైల్వేకోడూరు మార్కెట్‌కు మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ అదుపు తప్పి చెరవుకట్టపై బోల్తా పడింది. లారీ బోల్తా పడటంతో 10 మంది కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. క్షతగాత్రులని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఆస్పత్రిలో వైద్యులు వారి పరిస్థితిని సమీక్షించి చికిత్స అందిస్తున్నారు. తొమ్మిదిమంది మృతుల్లో ఐదుగురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మృతులు సబ్బరత్న(45), చిట్టె-(25), గజ్జల లక్ష్మీదేవి (36), రాధ (39), వెంకట సుబ్బ(37) గజ్జల రమ(42), మణిచం(38), గజ్జల దర్గ(32), గజ్జల శీను(33) గుర్తించారు. మృతులు రైల్వేకోడూరు మండలం సెట్టిగుంట వాసులుగా గుర్తించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతం మొత్తం విషాదకరంగా మారింది. సమాచారం అందగానే ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఈ విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

### కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
### ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
### ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

న్యూఢిల్లీ,జూలై14(((శ్రీచక్ర) ):రాష్ట్రపతి ద్రౌపదీముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యాసాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వలేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు.



# సంపాదకీయం

## అప్పులు చేసిన వారికి శిక్షలు లేవా ?

గత పాలకుల ధోరణి కారణంగా ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పులకుప్పగా మారింది. విభజన వల్ల జరిగిందిదే. రెండు కుటుంబాలు బాగు పడ్డాయి. రాష్ట్రాలు మాత్రం నీరసించాయి. ఈ అప్పులకు వడ్డీలు కట్టలేక మళ్లీ మళ్లీ అప్పులు చేస్తున్నారు. అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామని చెప్పిన కెసిఆర్,జగన్ ఇద్దరూ రాష్ట్రాల ను దివాళా తీయించారు. దీనికి కేంద్రంలోని బిజెపి కూడా ఓ కారణం. అప్పులకుప్పగా రాష్ట్రాలు మారుతున్నా చోద్యం చూసిన మోడీ ప్రభుత్వం..ఇప్పుడు నీతి వాక్యాలు పలుకుతోంది. తెలంగాణలో అయితే బిజెపి నేతలకు వేరే పనేమి లేనట్లుగా విమర్శలతో కాలయాపన చేస్తున్నారు. కేంద్రంలో అంతా బ్రహ్మాండంగా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారు. అప్పులు చేయకుండా రాష్ట్రాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇలా పాలకులు ఇష్టానుసారం అప్పులు చేసి వెళితే దాని బాధ్యత ఎవరిదన్న చర్చ చేయాలి. జీతాలు సకాలంలో ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేసామనుకుంటున్న కెసిఆర్, జగన్‌లు కళ్లు తెరిపించాలి. అసవరమైతే అందుకు వారిని బాధ్యతులను చేయాలి. చేసిన అప్పులకు శిక్షలు పడేలా చేయాలి. ఇకముందు రాజకీయ పార్టీలు, నేతలు ఇలా బాధ్యతా రహితంగా వ్యవహరించకుండా కట్టడి చేయాలి. ఇప్పటికైనా పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని పాలకులు గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పద్దతులు ఇకనుంచి పోవాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇకపోతే వీరు చేసిన అప్పులకు తోడు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు పద్దతి మార్చుకోవడం లేదు. వడ్డీలు కట్టలేక పోతున్నామని ఇద్దరు సిఎంలు అంటున్నారే తప్ప ఖర్చులు తగ్గించుకోవడం లేదు. ఏ రకంగా ఆదాయం పెంచుదామా, ఎలా ప్రజల నడ్డి విరుద్దామా అన్న ఆలోచనలే తప్ప..దుబారా పథకాలకు కళ్లెం వేయడం లేదు. సన్నబియ్యం అంటే కిలో రూపాయి బియ్యం, పెన్షన్లలో బోగస్ లబ్దిదారులను ఏరివేసే కార్యక్రమం చేయడం లేదు. ఇకపోతే విభజన వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను కోలుకోకుండా చేసిన ఘనత కెసిఆర్, జగన్‌లకే దక్కుతుంది. ఈ ఇద్దరి కారణంగా విభజన లక్ష్యం వెనక్కి పోయింది. ఇద్దరూ గోబెల్స్‌ను మించి అభివృద్ధి పేరుతో అతిగా ప్రచారం చేశారు. ఇప్పుడేమో వాటిని మరచిపోయేలా ప్రజల్లో మళ్లీ సానుభూతి పొందేలా ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. సిగ్గూ ఎగ్గూ లేకుండా చేస్తున్న విమర్శలు చూస్తే మతిపోతుంది. ఇటు కెటిఆర్, హరీష్ రావు, కవితలు, అటు జగన్ ఆయన పరివారం అబద్దాల మూటలతో ప్రజలను వంచించే పనిలో పడ్డారు. ఎపిలో కనీసం 14.70 లక్షల కోట్లు అప్పుపెట్టి పోయారు జగన్ మహాశయులు. తెలంగాణలో కూడా ఏడులక్షల కోట్లను అప్పుగా పెట్టి పోయారు కెసిఆర్. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా పాలన సాగించారు. అప్పులనుచి ఇప్పటి కిప్పుడు బయటపడడం సాధ్యం కాదు. రైతుభరోసా విషయంలో ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం సరైన అడుగులు వేస్తోంది. అర్హులకే ఇవ్వడంతో పాటు, గతంలో అప్పనంగా రైతుబంధు సాయం పొందిన వారి జాబితాను సిద్ధం చేస్తోంది. దాదాపు 25వేల కోట్లు వృధా అయినట్లు చెబుతున్నారు. ఇలాంటి దుబారాకు సంబంధించి నిక్కచ్చిగా వ్యవహరిం చాల్సిందే. ఎందుకంటే ఆస్తుల మాట ఎలా ఉన్నా ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. కొత్త కొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు కెసిఆర్, జగన్‌లు చాటుకున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేసారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెట్టారు. కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నా.. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబులకు పట్టడం లేదు. ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి..ఎంతమంది పేదలు ఉన్నారు..ఎంతమంది కిలో బియ్యం వాడుతు న్నారన్నది గమనించడం లేదు. బియ్యం పక్కదారి పట్టి అమ్ముకుంటున్నా పట్టించుకోవడం లేదు. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఉచిత విద్యుత్ కూడా ఇప్పుడు ఆందోళనలకు కారణం అవుతోంది. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్న ప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం వేరన్న పద్దతిలో పాలన సాగాలి. రైతుభరోసా కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రం.. ప్రజలే అని గుర్తించాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రా సిఎంలు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగి ంచిన ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతు రుణమాఫీలు, ఉచిత గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల ద్వారా లక్షల అయ్యాయి. విపక్షాలు కూడా విమర్శలు మాని ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టడానికి సహకరించాలి.

# జిల్లాలో శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా జరిగేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

### అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తం కావాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): జిల్లాలో అంటువ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ కార్యక్రమాలు ముమ్మరంగా జరిగేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం శానిటేషన్, సీజనల్ వ్యాధులు, టేక్ హోమ్ రేషన్ అంశాల పై నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు,తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, ఈ వో ఆర్డీ లు, సిడిపిఓ లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున శానిటేషన్ నిర్వహణను ప్రత్యేక డ్రైవ్ గా చేపట్టాలన్నారు.. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాలు, పట్టణాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇంటింటికీ చెత్త సేకరణ, డ్రైన్లను శుభ్రపరచడం, తాగునీటి పైపులైన్లు లీకేజిలు లేకుండా చేయడం, తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం కచ్చితంగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ అంశాలపై రోజువారీ పర్యవేక్షణ చేయాలన్నారు.. చిప్పగిరి మండలంలోని ఏరూరు గ్రామంలో, కోడుమూరు మండలంలోని కోడుమూరు – 3, ప్యాలకుర్తి గ్రామాల్లో, హోళగుంద మండలంలోని హెబ్బటం గ్రామంలో, కోసిగి మండలంలోనీ చీర్తనకళ్ గ్రామంలో, ఓర్వకల్లు మండలంలోని లొద్దిపల్లె గ్రామంలో, పెద్దకడుబూరు మండలంలోని నౌలేకళ్ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని ఐవిఆర్ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, ఎందుకు పారిశుధ్య చర్యలు చేపట్టడం లేదని కలెక్టర్ ఎంపిడిఓ, ఈఓఆర్డి లను ప్రశ్నించారు..ఈ గ్రామాల్లో ప్రత్యేకంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సక్రమంగా పనిచేయని సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని మున్సిపాలిటీ లలో కూడా క్రమం తప్పకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. జిల్లాలో మలేరియా కేసులు లేనప్పటికీ అక్కడక్కడ డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు నమోదు అవుతున్నందున అధికారులు అప్రమత్తం కావాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా డ్రైన్ల క్లీనింగ్, ఫాగింగ్ , డ్రై డే లాంటి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సి.బెలగల్, కృష్ణగిరి, కర్నూలు మండలంలో నమోదైన డెంగ్యూ కేసుల గురించి అధికారులతో ఆరా తీశారు. వాటర్ బార్న్, వెక్టార్ బార్న్ వ్యాధులు ప్రబలకుండా రోజు వారి పర్యవేక్షణ చేయడంతో పాటు నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు..ఆదోని, దేవనకొండ, హాలహర్వి, కృష్ణగిరి మండలాల్లో ఇంకా కొన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఫంక్షనింగ్ లో కి రాలేదని, నిర్మాణంలో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసి చెత్త సంపద తయారీ కేంద్రాలను ఆపరేషన్ లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. ఆలూరు మండలంలో 34 ట్యాంకుల్లో 9 మాత్రమే (26 శాతం) ట్యాంక్ క్లీనింగ్ లు శుభ్రపరిచారని, ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు.. పంచాయతీ సెక్రటరీ లపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కలెక్టర్ డిపివో ను ప్రశ్నించారు.జిల్లాలో బాల సంజీవని, టేక్ హోమ్ రేషన్ కిట్ల పంపిణీ ని పోషన్ ట్రాకర్, బాల సంజీవని యాప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సిడిపిఓ లను ఆదేశించారు. వంద శాతం పంపిణీ చేసి యాప్ లో కచ్చితంగా అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆదోని, ఎమ్మిగనూరు సిడిపిఓ లు ఈ అంశంలో చాలా వెనుకబడి ఉన్నారని, అంగన్వాడి వర్కర్ లకు శిక్షణ నిర్వహించి ఆన్లైన్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పురోగతి చూపకపోతే సంబంధిత సిడిపిఓ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. టెలి కాన్ఫరెన్స్లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఐసిడిఎస్ పిడి నిర్మల, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, అదనపు డిఎంహెచ్ఓ డా. భాస్కర్ రాజు, డిపిఓ భాస్కర్, మలేరియా అధికారి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి బీసీ మహిళా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై దాడి చేయడం సిగ్గుచేటు,



ఎమ్మిగనూర్, జులై, 14 (శ్రీ చక్ర):-వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు టి. మురళి నాయుడు బిసి నేతలతో కలసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్, బీసీ మహిళా నాయకురాలు ఉప్పాల హారిక మరియు ఆమె భర్త రాము శనివారం గుడివాడలో పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనే కార్యక్రమాల్లో భాగంగా ప్రయాణిస్తున్న సమయంలో టీడీపీ శ్రేణులు తీవ్రమైన స్థాయిలో దాడికి పాల్పడిన ఘటనను కర్నూలు జిల్లా వైకాపా నేతలు తీవ్రంగా ఖండించారు.జిల్లా ప్రజా ప్రతినిధిగా, ప్రభుత్వ హోదా కలిగిన జెడ్పీ ఛైర్‌పర్సన్‌గానే కాకుండా, బీసీ మహిళా సామాజిక ప్రతినిధిగా హారిక ఉన్నారు. అలాంటి ఒక ప్రజా ప్రతినిధిపై ఇలా రాజకీయ పక్షపాతంతో దాడి చేయడం టిడిపి ప్రభుత్వానిది సిగ్గుచేటు అని అభివర్ణించారు.మహిళల భద్రతపై ప్రభుత్వానికి అంతకంతకూ విఫలమవుతున్న నిర్వాహక చర్యలకు ఇది ఒక నిదర్శనమని ఆయన మండిపడ్డారు.ఒక మహిళ నాయకురాలి కారుపై దాడి జరిగిన సమయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని టి. మురళి నాయుడు తీవ్రంగా ఖండించారు.రక్షణ కల్పించాల్సిన పోలీస్ వాహన యంత్రాంగం చేతులెత్తేయడం ఎంతటి అపవాదం అనే దానికీ ఇటువంటి సంఘటనలు ఉదాహరణగా నిలుస్తాయన్నారు. మహిళలపై, బీసీ సామాజిక వర్గాలపై టీడీపీ చూపిస్తున్న అహంకార ధోరణి ప్రజాస్వామ్య విలువలకు నిలువెత్తు మచ్చగా అభివర్ణించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు, మహిళలకు, హరిజన, గిరిజన వర్గాలకు గొప్ప గుర్తింపు, గౌరవప్రదమైన పదవులు దక్కాయని టి. మురళి నాయుడు గుర్తుచేశారు. అయితే టీడీపీ హయాంలో మహిళలపై దాడులు పెరిగిపోతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా భయాందోళనలు నెలకొన్నాయని తెలిపారు. చంద్రబాబు నాయుడి నాయకత్వంలో ఇటువంటి హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్న తీరుపై రాష్ట్ర ప్రజలు త్వరలోనే కూటమి ప్రభుత్వానికి సరైన తీర్పు ఇస్తారని హితవు పలికారు

# ఈవ్ టీచింగ్ కు పాల్పడిన విద్యార్థులపై క్రిమినల్ కేసులు

### కర్నూలు 2 వ పట్టణ సీఐ నాగరాజు రావ్



కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): కర్నూల్ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీసు విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ టౌన్ డిఎస్పీ జే.బాబు ప్రసాద్ ఉత్తర్వులపైసోమవారం కర్నూల్ టు టౌన్ సి.ఐ. జీవీ . నాగరాజా రావ్ ,కర్నూల్ టు టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ ఐ . సతీష్ కుమార్ మరియు ఎస్ ఐ బి. మల్లికార్జున మరియు పోలీసు స్టేషన్ సిబ్బంది అందరూ కలిసి కర్నూల్ టౌన్ పరిది లోని , అబ్దుల్ల ఖాన్ ఎస్టేట్ వద్ద గల సోమ ఆర్కేడ్ లో గల నారాయణ జూనియర్ కాలేజి వద్ద , కెవిఆర్ కాలేజీ ముందర , మౌర్య ఇన్ సర్కిల్ నందు గల శ్రీ చైతన్య కాలేజీ వద్ద యువతను ఈవ్ టీజింగ్ ను అరికట్టడంలో బాంగగా , పోలీసు సిబ్బందిని ఆయా కాలేజీల వద్ద మారు వేషంలో ఉంచి ఈవ్ టీజింగ్ చేస్తున్న సుమారు 20 మంది విద్యార్థులను అక్కడే పట్టుకొని, సదరు విషయం వారి తల్లిదండ్రులకు తెలిపి, విద్యార్థుల తల్లిదండ్రులను పోలీసు స్టేషన్ కు పిలిపించుకొని, పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, ఇకపై అనేక కాలేజీల వద్ద పోలీసు సిబ్బందిని మారువేశాలలో ఉంచుతామని ఎవరైనా ఈవ్ టీజింగ్ కు పాల్పడిన యెడల విద్యార్థులపైన క్రిమినల్ కేసులు అవుతాయి అని కౌన్సిలింగ్ చేసి పంపడమైనది.

# రెండు మండలాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటన అన్న క్యాంటీన్ కు ఎమ్మెల్యే భూమిపూజ.





సత్యవేడు,జూలై14(శ్రీచక్ర):సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నాగలాపురం,సత్యవేడు మండలాల్లో పర్యటించారు.నాగలాపురం మండలం సురుటపల్లిలో శ్రీ వినాయకస్వామి గుడి కుంభాభిషేకం మహోత్సవంలో పాల్గొన్నారు.ఆలయ గౌరవ మర్యాదలతో ధర్మకర్తలు సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.సత్యవేడు చేరుకొని నూతనంగా నిర్మించనున్న అన్న క్యాంటీన్ కు ఎమ్మెల్యే అదిమూలం,తహసీల్దార్ రాజశేఖర్,ఎంపీడీఓ ఏఓ త్రివిక్రమ్,ఏఓ మురళీ,ఇంజనీర్ అధికారులు భూమి పూజ చేశారు.అనంతరం సత్యవేడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి అదిమూలం,జనసేన నాయకులు బాలమురళీ కృష్ణ,తడ శ్రీను,విజయ్ తదితరులతో పాల్గొని కూటమి ప్రభుత్వంలో చేసిన మంచిని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గం చాలా ప్రశాంతమైనదని,కూటమి ఎమ్మెల్యేగా తాను గెలిచానని,టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గా కూరపాటి శంకర్ రెడ్డిని నారా చంద్రబాబు నాయుడు నియమించి ఉన్నారని,ముఖ్యమంత్రి నిర్ణయంను తాను గౌరవిస్తానని అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.విజయవంతం చేసిన అందరికి పేరు పేరునా ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు.

# మారెళ్ళ సొసైటీ పాలకమండలి ప్రమాణ స్వీకారం

తుగ్గలి, జులై14 ( : మండల పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్లులో ఉన్న మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ పాలకమండలి చైర్మనుగా ఎద్దులదొడ్డి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వై.వి. ప్రభాకర్ రెడ్డి అలాగే డైరెక్టర్లుగా రాంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శీను, బొందిమడుగుల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మోహన్ సొసైటీ ఉద్యోగుల సమక్షంలో ప్రమాణస్వీకారం స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా వారికి సొసైటీ సీఈవో మనోహర్ నాయుడు, సొసైటీ ఉద్యోగులు మధుసూదన్ నాయుడు, చాంద్ పీరా, షాషావలి, ఖాసిం, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి తిరుపాల్ నాయుడు, బొందిమడుగుల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సలీంద్ర ప్రతాప్ యాదవ్, ఆర్ఎస్ పెండేకల్లు గ్రామానికి చెందిన స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మసాలా శీను తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ముగ్గురు వ్యక్తులు అరెస్టు- నగదు, కారు, సెల్ ఫోన్లు స్వాధీనం

×కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్ కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): ఈ నెల 5వ తేది తెల్లవారుజామున సుమారు 4 గంటలకు దేవనకొండ మండలము తెర్నేకల్ గ్రామానికి చెందిన జొహరాపురం నూర్ బాష అను అతను హైదరాబాదు నుండి వచ్చి తన గ్రామానికి పోవుటకు కర్నూలు బళ్ళారి చౌరస్తా వద్ద నిలబడి ఉండగా 3 గురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి బళ్లారికి పోతుంది కారు అని చెప్పగా, అతను తాను కరివేముల క్రాస్ వద్ద దిగుతాను అని అడగడంతో, వారు రూ 100/- అడిగి అతన్ని కారులో ఎక్కించుకొని పెద్దపాడు గ్రామం చేరేసరికి కారులో ఉన్న వ్యక్తులు ముగ్గురు చంపుతాము అని బెదిరించి, కొట్టి ఫిర్యాది వద్ద ఉన్న నగదు రూ. 6,500/- లు, సెల్ పోను, ఏటీఎం మరియు క్రెడిట్ కార్డ్ లను దోపిడి చేసి, అతని ఫోన్ పే పిన్ నెంబరు చెప్పించుకొని అతన్ని నెరవాడ వద్ద ఉన్న సాయిబాబ గుడి వెళ్ళే దారిలో పొలంలో తోసి కారులోనే కర్నూలు వైపు పారి పోయినారు అని, తదుపరి నేరస్తులు ముగ్గురు ఫిర్యాది నుండి దోపిడి చేసిన ఫోన్ నుండి ఫోనుపే ద్వారా అతని అక్కౌంట్ లో ఉన్న నగదు రూ. 11593/- వేరే ఎకౌంట్లకు ట్రాన్సఫర్ చేసుకొన్నారు. జోహారపురం నూర్ బాష ఇచ్చిన పిర్యాదుపైన కె .నాగలపురం ఖూలో కేసు 7వ తేదినాడు కేసు నమోదు చేయడమైనది. పై కేసును కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశములతో, కర్నూలు టౌన్ డీఎస్పీ జే .బాబు ప్రసాద్ అధ్వర్యంలో, కర్నూలు రూరల్ సర్కిల్ సి.ఐ. ఎం .చంద్రబాబు నాయుడు దర్యాప్తు చేసి పై దోపిడి చేసిన ముద్దాయి వల్లెపు రమేష్ వాసవి నగర్, కర్నూలు టౌన్ ను అతనితో కలసి నేరములో పాల్గొన్న చట్టంతో ఘర్షణ పడ్డ ఇద్దరు బాలురు లను సోమవారం కల్లూరు మండలం,ోచుకొన్ననగదులో రూ 11,800/-, ఫిర్యాది యొక్క ఎటిఎం మరియు క్రెడిట్ కార్డులు, ఫిర్యాది సెల్ ఫోన్ మరియు వారు నేరము చేయుటకు ఉపయోగించిన హుండై వెర్నా ంఖ31-ఐ-9799 కారును స్వాదీన పరుచుకొన్నారు. పై వారు జల్సాగా తిరుగుటకు మరియు మద్యం తాగడానికి అలవాటు పడి, డబ్బులకోసం నేరం చేసినారు. వారు ఇంకా ఏమైనా ఇటువంటి నేరములకు పాల్పడినారో అని పోలీసులు వారి గురించి కూలకుశంగా విచారణ చేయుచున్నారు. ఈ సందర్భంగా కర్నూలు టౌన్ డీఎస్పీ బాబు ప్రసాద్ ఈ కేసును త్వరితగతిన ఛేదించిన సిఐ చంద్రబాబు నాయుడుని, ఎస్ ఐ సి.శరత్ కుమార్ రెడ్డిని, సిబ్బంది ఎచ్సీ జి.ప్రతాప్ కుమార్, ఆర్.సుబ్బరాయుడు, పిసీలు రవీంద్ర సింగ్, షేక్ సమీర్, మద్దిలేటి మరియు .రవిలను అభినందించినారు.





## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష డిమాండ్**



కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): రాష్ట్రంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష డిమాండ్ చేశారు. సోమవారం శ్రీహర్షను బిర్లా కాంపౌండ్‌లోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి, వారి సమస్యలు వివరించారు. అనంతరం తమ పోరాటానికి మద్దతు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగాశ్రీహర్షమాట్లాడుతూ ఏపిఎండబ్ల్యూ యూ పోరాటానికి తాము మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. పట్టణ ప్రాంతాల్లోనివాసం ఉంటూ రూ.13 వేల వేతనంతో జీవించడం సాధ్యమయ్యే పనేనా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రయాణ, భోజన ఖర్చులు పోగా మిగిలేది ఏముందని, దాంతో కుటుంబాన్ని పోషించేది ఎలా అని నిలదీశారు. న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించడానికి కూడా నెలల సమయం తీసుకోవడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు మానవత్వ కోణంలో ఆలోచించి, కార్మికుల శ్రమను దోపిడి చేసుకోకుండా వెంటనేవారివేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులుమనోహర్,వెంకటేశ్వర్లు,సమీర్‌బాషా,రంగ తదితరులు పాల్గొన్నారు

## 22న డిఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేసుకుందాము-మన ఆత్మగౌరవాన్ని చాటుకుందాం

**రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు**




కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): కర్నూలు పట్టణంలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కాలేజీ మైదానంలో అవుట్ డోర్ ఆఫీసులో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ ఈ నెల మంగళవారం 22వ తేదీన దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా, సాధికారతే లక్ష్యంగా "శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం" లో జరగబోయే "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు సంబంధించిన వాల్ పోస్టర్లు ను ఆవిష్కరించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, పార్టీల నాయకులు పాల్గొంటున్నారని మరియు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల ముఖ్య నాయకులు అలాగే జిల్లాలోని అందరూ దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈ మీటింగ్ కు ప్రతి ఒక్కదివ్యాంగులు తప్పకుండా హాజరు కావాలని ఈ మీటింగ్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఎం. శివశంకర్, కెఈరన్న,ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్, సలహాదారులు రామాంజనేయులు,ఆర్గనైజర్స్ వాసు బాబు, బాలకుళ్ళాయమ్మ, వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ క్రిష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కారించాలి కార్పొరేషన్ కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కారించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌యస్ 22 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి టిడ్కో అధికారి పెంచలయ్య పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.వచ్చిన అర్జీల్లో కొన్ని..1. వెంకటాద్రి కాలనీ నందు తమ ఇళ్ళ వద్ద పైప్‌లైన్ వేయించాలని స్థానికురాలు బొగ్గుల రాజేశ్వరి విన్నవించారు.2. క్లాప్ ఆటో డ్రైవర్లకు బకాయి వేతనాలను చెల్లించాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు చూపించాలని సిఐటియూ ప్రతినిధులు అంజి, మద్దిలేటి, అశోక్, తదితరులు కోరారు.3. హెచ్‌డిసిటి ఆసుపత్రి నుంచి బియస్‌ఎన్‌ఎల్ కార్యాలయానికి వెళ్ళు మార్గంలో, సీతారామనగర్, కారల్ మార్క్స్ నగర్ నందు వీధి దీపాల సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు.4. పెద్దపాడు లక్ష్మి విల్లాస్ వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు పి.కాశిరెడ్డి, వి.లక్ష్మి, సంజన్న, తదితరులు కోరారు.5. ఏ.క్యాంపు భరత్ నగర్ నందు మౌలిక సదుపాయాల కల్పించాలని సరోజమ్మ, వేణుగోపాల్ తదితరులు కోరారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**డబ్బులు ఇస్తే ఉద్యోగాలు ఇస్తామని చెప్పే వ్యక్తులను ఎవ్వరిని నమ్మవద్దు... మోసపోవద్దు .. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని వెల్దుర్తికి చెందిన ప్రశాంత్ బాబు ప్రభుత్వ పథకమైన విద్యాంజలి 2.0 పథకం క్రింద కర్నూలు, నంద్యాల జిల్లాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ఫ్యాకల్టీ , అటెండర్, వంటమనిషి, వాచ్ మెన్, స్వీపర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి నుండి రూ. 1 లక్ష కు పై గా 20 మంది నుండి డబ్బులు తీసుకొని కాస్ ఫౌండేషన్ పేరుతో అపాయింట్ మెంట్ లెటర్స్ ఇచ్చి సంవత్సరం వరకు పని చేయించుకుని జీతం డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన నాగమణి, నారాయణ, అక్బర్, రాజేష్, సుజాత , వెంటేష్, మద్దిలేటి లు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశాడని కర్నూలు ఇందిరాగాంధీనగర్ చెందిన మహేష్ బాబు ఫిర్యాదు చేశారు. మా అక్క అర్చన రాణి హైదరాబాద్ లో ఉంటుంది. లక్ష్మి పురం రోడ్డులోని మా ప్లాట్ ను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నదని , దొంగ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బెదిరింపులకు పాల్పడుతున్నదని కర్నూలు శ్రీరామ కాలనీకి చెందిన అనితరాణి ఫిర్యాదు చేశారు. నా ఇద్దరు కుమారులు వెటర్నీరీ డాక్టర్ గా, ఎఈ లు గా పని చేస్తూ నాకు టీబీ (క్షయ) వ్యాధి రావడంతో ఇంటి నుండి తరిమివేశారని న్యాయం చేయాలని కోడుమూరు మండలం మెరుగు దొడ్డి గ్రామానికి చెందిన హనుమంతు ఫిర్యాదు చేశారు. అకోరాన్ గాలి మరల కంపెనీలో పని చేస్తున్న సంజీవ రెడ్డి , శ్రీనివాస రెడ్డి, దుర్గప్రసాద్ లు కొన్న భూమిని వదిలి పెట్టి నా భూమిలో త్రవ్వకాలు మొదలు పెట్టారని అడిగితే నన్ను కొట్టడానికి వస్తున్నారని న్యాయం చేయాలని ఆస్పరి మండలం జోహారాపురం గ్రామానికి చెందిన పరమేష్ ఫిర్యాదు చేశారు. బాలాజీ నగర్ లోని గ్రామీణ బ్యాంకు దగ్గర నా ఇంటి గేటు లోపల ఉన్న నా బైక్ ఆర్15 వి4 ( రూ.2 లక్షల 80 వేల విలువ) ను తెలియని వ్యక్తులు దొంగలించారని నా బైక్ ను వెతికించి ఇవ్వాలని కర్నూలు బాలాజీ నగర్ చెందిన అన్వర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, సీఐలు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**జూలై 17 వ తేదీన ఆదోని లో మెగా జాబ్ మేళా :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం నిర్వహిస్తున్న జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జూలై 17వతేదీన ఆదోనిలోఏర్పాటు చేయనున్న జాబ్ మేళా కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఆధ్వర్యంలోజూలై 17వతేదీన నైపుణ్యాభివృద్ధి,శిక్షణశాఖ ఆధ్వర్యంలో ఆదోని సాయి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు... జాబ్‌మేళాలో 11 ప్రైవేటు కంపెనీలలో ఉన్న450 ఖాళీలను భర్తీ చేయడం జరుగుతోందని,ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జాబ్ మేళా జూలై 17 వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సం.ల నుండి 35 సం.ల లోపు వయసు కలిగి, 10 వ తరగతి నుండి డిగ్రీ, బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొన వచ్చని, అర్హులైన వారు http://naipunyam.ap.gov.in రిజిస్ట్రేషన్ లింక్ లో వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకునేందుకు 9985496587, 9703993995 నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ , జిల్లా ఉపాధి కల్పన అధికారి దీప్తి, హౌసింగ్ పిడి చిరంజీవి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు..

## ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు దుర్వినియోగం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్,




ఎమ్మిగనూరు, జూలై, 14 (శ్రీచక్ర): కర్నూలు జిల్లాలోని ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు అర్హులకు కాకుండా అనర్హులుగా ఉన్న అక్రమ మార్గాలు ద్వారా ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు పొందుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, డిఎస్యు రాష్ట్ర కన్వీనర్ శరత్, డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేంద్ర నాయుడు, ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్ సోమవారం ప్రజాదర్బార్ లో జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకి వినతిపత్రం ద్వారా సమాచారం అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు విషయంలో కొంత మంది అన్ని రకాలుగా ఆర్థికంగా ఉన్న వారు కూడా సర్టిఫికెట్లు తీసుకుంటున్నార న్నారు. కొన్ని చోట్ల తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారాన్ని ఉపయోగించి వారి పలుకుబడితో సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని తెలిపారు. దీని వలన నిజమైన లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.అలాగే మొన్న డీఎస్సీ కి అప్లై చేసుకున్న చాలా మంది ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్లు తీసుకున్నారు. వాటిపై తక్షణమే విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కావునా జిల్లాలోని అన్ని రెవిన్యూ కార్యాలయాల్లో ఇలాగా అవకతవకలకు పాల్పడకుండా సర్టిఫికెట్లు జారి విషయములో క్షుణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్, అనిల్, గోపాల్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి


**లాగిన్ లో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా చూడాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 21 రోజుల నుండి 2 అర్జీలు, కల్లూరు తహసిల్దార్ లాగిన్ లో 3 అర్జీలు, సర్వ శిక్ష అభియాన్, పిఓ వద్ద 19 రోజుల నుండి 1 అర్జీ, దేవాదాయ శాఖ, డిప్యూటీ కమిషనర్ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, ఉద్యానవన శాఖ వద్ద 7 రోజుల నుండి 1 అర్జీ, పంచాయతీ రాజ్ ఎస్ఈ వద్ద7 రోజుల నుండి ఒక అర్జీ చూడకుండా పెండింగ్ లో ఉన్నాయన్నారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, పెండింగ్ లో ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 5, సర్వే ఏడి వద్ద 2, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అనురాధ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ ధర్మ రక్షాదళ్ జిల్లా గౌరవ అధ్యక్షులు గా తాడి రామకృష్ణ రెడ్డి---



నంద్యాల (శ్రీచక్ర) జూలై 14-సోమవారం స్థానిక నంద్యాల ఎన్ జీఓకాలనీ లలితా నగర్ లో నంద్యాల జిల్లా రాష్ట్రీయ ధర్మ రాక్ష దళ్ జిల్లా కార్యవర్గంసమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు గా గోస్పాడు మండలం నకు చెందిన తాడి. రామకృష్ణ రెడ్డి మరియు గౌరవ సలహా దారులుగా మండ్ల గంగాధర్ రాష్ట్రీయ ధర్మ రక్ష దళ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్రీయ ధర్మ రక్ష దళ్ జిల్లా అధ్యక్షులు ఎన్ పీ. నవీన్ గౌడ్ తెలిపారు. వారిని పలువురు అభినందించారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**24 మోటార్ బైక్ లు స్వాధీనం కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్**





కర్నూలు, జూలై 14 (శ్రీచక్ర): ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులను కర్నూలు పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు 3 వ పట్టన పోలీస్ స్టేషన్ లో విలేకర్లకు కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్ వెల్లడించారు. అన్నమయ్య జిల్లా కు చెందిన షేక్ బాబా ఫక్రుద్దీన్వ, షేక్ దాదా పీరా, కడప జిల్లా కు చెందిన చౌడ గండ్ల, నంద్యాల జిల్లా కు చెందిన సుభాన్, షాపీర అనే ఐదు మంది ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్నట్లు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి అరెస్టు చేశామని కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. వీరు కర్నూలు, అనంతపురం, గుంతకల్లు, అన్నమయ్య, హైదరాబాద్ లలో దొంగతనాలకు పాల్పడ్డారని డిఎస్పీ తెలిపారు. వీరి నుంచి 24 వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈఐదు మంది ముఠా సభ్యుల్లో ముగ్గురిని అరెస్టు చేశామని పరారీలో ఉన్న మరో ఇద్దరిని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. దొంగలించిన వాహనాలకు నకిలీ ఆర్.సీలు తయారు చేసి విక్రయించేవారిని తెలిసిందని ఈవిషయంపై ధర్యాప్తు చేస్తామని డిఎస్పీ తెలిపారు. ఈకేసుల దర్యాప్తులో విధులు నిర్వహించి పోలీసులను డిఎస్పీ అభినందించి వారికి నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ ప్రెస్ మీట్ లో డిఎస్పితో పాటు కర్నూలు త్రీ టౌన్ సీఐ శేషయ్య, ఎస్సైలు మల్లికార్జున, చంద్ర ఉన్నారు.

## పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలి:కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి,జూలై14(శ్రీచక్ర):నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం నగరంలోని మాధవ నగర్,మధురా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజల నుండి అందిన పిర్యాదుల మేరకు పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం 6గంటల్లోపే నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలు తొలగించాలని అన్నారు.వర్షాలు కురిసిన సమయంలో మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని ఆ కాలువలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.కాలువల్లో చెత్త,మట్టి లేకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని అన్నారు.రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.చెత్త తరలించే వాహనాల రాకపోకల సమయాలను నమోదు చేసిన రికార్డులను కమిషనర్ పరిశీలించారు.కమిషనర్ వెంట డి.ఈ.రమణ,రెవెన్యూ ఆఫీసర్ రవి, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్ సుమతి,తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం కార్యక్రమంలో ఏడు దరఖాస్తులు.



రామచంద్రపురం, జూలై 13( శ్రీచక్ర)రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయము నందు జరిగిన మీకోసం కార్యక్రమంలో 7 అర్జీలు వచ్చినట్లుగా ఆర్డీవో దేవరకొండ అఖిల సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆక్రమణలు తొలగించాలని కోరుతూ రెండు, 22ఎ నుండి తొలగించాలని ఒకటి, రైసు మిల్లి జట్టు కార్మికుల వేతనాలు ఇప్పించాలని మరోకటి, మోసపురితంగా డబ్బులు తీసుకొన్న వారిపై తగు చర్యలు తీసుకోవలని కోరుతూ మూడు ధరఖాస్తులు వచ్చినట్లుగా పేర్కొన్నారు.

## రైస్ మిల్లు కార్మికులకు కూలి రేట్లు పెంచాలని ఆందోళన

### ఆర్డీవో అఖిలకు వినతి పత్రం





రామచంద్రపురం, జూలై 13( శ్రీచక్ర)రైస్ మిల్ జట్టు కార్మికులకు కూలి రేట్లు పెంచాలని ఆర్డీవో కార్యాలయం వద్ద ఐఎఫ్టియు ధర్నా నిర్వహించింది. ఈ మేరకు సోమవారం మండపేట కపిలేశ్వరం ఆలమూరు తదితర ప్రాంతాలలో రామచంద్రపురం డివిజన్లో రైస్ మిల్ లో పనిచేస్తున్న జట్టు కార్మికులకు మిల్లు యాజమాన్యాలు అతి తక్కువ కూలి రేట్లు ఇస్తున్నారని పెరిగిన ధరలతో పోల్చితే రేట్లు పూటగడవటం లేదని వెంటనే కార్మిక అధికారులు కల్పించుకుని కూలిరేట్లు పెంచడానికి చర్యలు తీసు కోవాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు .గత రెండు సంవత్సరాల క్రితం అరకొరగా మిల్లు యాజమాన్యాలు పెంచిన రేట్లు ఒప్పందం గడువు 2024 ఏప్రిల్ ఒకటవ తేదీతో ముగిసిందని, కానీ యాజమాన్యాలు కార్మికుల నోట్లో మట్టుకుడుతూ మరో రెండు సంవత్సరాలవరకూ కార్మికులను బానిసలుగా పని చేయాలని ఎదురు చూస్తున్నారు ఇది కార్మికులను బానిసలుగా మార్చుకోవడమేనని దీనిని జట్టు కార్మికులు తిప్పుకొట్టాలని ఆయన పిలుపునిచ్చారు .గడువు ముగిసి 1 సంవత్సరం 5 నెలలు కావస్తున్న రేట్లు పెంచకుండా కార్మికుల న్యాయమైన హక్కుల్ని కాల రాయడం నియంతృత్వ మే అన్నారు. సోమవారం రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదిక తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు .జట్టు కార్మికులు బానిసలు కాదని అక్రమంగా మరో రెండు సంవత్సరాలు రేట్లు పట్టిక మార్చి వేశారన్నారు. ఏన్నాళ్ళనుండో ప్రభుత్వం రైస్ మిల్ జట్టు కార్మికుల సమస్యల్ని పట్టించుకుని న్యాయం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వ మైనా జట్టు కార్మికులకు న్యాయం చేస్తుందా అని ప్రశ్నించారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలు యువతి, యువకులకు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం జూలై 14( శ్రీ చక్ర) జులై 23వ తేదీన నరసాపురం శ్రీ వైన్ కళాశాల యందు మెగా పే స్మెంట్ డ్రైవ్ (ఉద్యోగ దిక్సూచి) నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ప్లేస్మెంట్ డ్రైవ్ కి సంబంధించిన గోడ పత్రికను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ,పశ్చిమ గోదావరి జిల్లా యువతీ, యువకుల కు ఉద్యోగ కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు నేషనల్ కెరీర్ సర్వీస్ చే జూలై 23వ తేదీన నర సాపురం వైన్ కళాశాల లో హెచ్ ఆర్ డి సెంటర్ యందు నిర్వహించే మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ లో నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 15 ప్రముఖ కంపెనీలు తో పాటు మరికొన్ని ఇతర కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. వివిధ కంపెనీలలో 700 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. 18 నుండి 35 సంవత్సరముల వయసు కలిగిన పురుషులు, మహిళా అభ్యర్థులు అర్హులు అన్నారు. కంపెనీల యొక్క నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగయువతీ,యువకులు ఈ అవకాశము సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ లింక్ https://naipunyam. http://ap.gov.in/నిలోరిజిస్ట్రేషన్చేసుకునిఇంటర్వ్యూలకుహాజరు కాగల రన్నారు. ఇతర వివరములకుఈ క్రిందినెంబర్లను 94508 38388, 95020 24765, సంప్రదించాలని తెలిపారు.గోడపత్రిక ఆవిష్కరణలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.లోకమాన్, ఎన్.సి.ఎస్.వై.పి ఎం.కిషోర్ రెడ్డి, డ్వామా పిడి డా.కె.సి హెచ్ అప్పారావు, గ్రామ,వార్డుసచివాలయం అధికారి వై. దోసి రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ నందు కలెక్టర్ కు వినతి


వరదయ్యపాలెం,జూలై 14(శ్రీచక్ర):తిరుపతి కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే!ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలం ఏఐవైఎఫ్నాయకులు మురళీ,నాగార్జున లు వినతిపత్రం సమర్పించారు.తిరుపతి జిల్లా,వరదయ్యపాలెం గోవర్ధనపురం దగ్గర ఉన్న కాలువ బ్రిడ్జిని నిర్మించాలని, వరదయ్యపాలెం మెయిన్ జడ్పీ హైస్కూల్ నాబార్డ్ నిధులు కొరత వల్ల ఆగి ఉన్న తరగతి గదిలో పునః ప్రారంభించాలని,పాండూరు పంచాయతీలోని వ్యవసాయ పంట కాలువలను అక్రమమును నిర్వహించాలని,వెంకటేశ్వర ఎస్టి కాలనీ వాసులకు స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని,అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేయాలని,మండలంలోని పలు సమస్యలపై వినతి పత్రంలో పేర్కొనట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ప్రతాప్,పోలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రైల్వే యార్డులో అగ్నిప్రమాదం హిసానర్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా దగ్ధం

తిరుపతి,జులై14 రైల్వే స్టేషన్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించింది. యార్డులోఉన్నహిసార్ ఎక్స్‌ప్రెస్‌లోమంటలు చెలరేగి బోగీ పూర్తిగా కాలిపోయింది. రాజస్థాన్‌లోని హిసార్ నుంచి వచ్చిన హిసార్ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా తిరుపతికి చేరుకుంది. ప్రయాణికులను రైల్వే స్టేషన్‌లో దింపిన తర్వాత ట్రైన్ యార్డులోకి వచ్చింది. ఈ క్రమంలో ఇంజిన్ వెనుకపైపు ఉన్న బోగీలో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. అక్కడ పక్కనే మరో ట్రాక్‌పై ఉన్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లోని జనరేటర్ బోగికి మంటలు వ్యాపించాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనస్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కానీ, ఆ లోపే హిస్సార్ ఎక్స్‌ప్రెస్ బోగీ పూర్తిగా కాలిపోయింది.

## పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చూపాలి. .. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. రాహుల్ కుమార్ రెడ్డి**





భీమవరం జూలై 14( శ్రీచక్ర)సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తోపాటు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 235 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నందున జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలన్నారు. నర్సాపురం మండలం యర్రంశెట్టి పాలెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కూనపురెడ్డి రెడ్డివీర వెంకట విజయ రంగారావు అర్జీని సమర్పిస్తూ, మొగల్తూరు మండలం రామన్నపాలెం పంచాయతీలో 2.20 సెంట్లు ఉందని నరసాపురం సబ్ కలెక్టర్ గారు ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చారని, ఆ స్థలం ల్యాండ్ కన్వర్షన్ నందు చూపించడం లేదని, పలు పర్యాయాలు అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదన్నారు. దయచేసి ల్యాండ్ కన్వర్షన్ అడంగల్ లో చేర్చి న్యాయం చేయాలని కోరారు. పాలకోడేరు మండలం పాలకోడేరుకు చెందిన తొంట రాజమణి అర్జీ సమర్పిస్తూ, తాను తల్లికి వందనం పథకానికి అర్హురాలునని, ఇప్పటివరకు బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ కాలేదన్నారు. పాఠశాలలో అడిగితే ఉచిత సీటులో ఉందని అంటున్నారు. మా పాప భాష్యం లిటిల్ ఛాంప్స్ ఛాన్స్ పాఠశాలలో చదువుకుంటున్నదని ఉచిత సీటులో లేదని, దయచేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. పెనుగొండ మండలం పితానివారిపాలెం గ్రామానికి చెందిన యాంద్ర మోహన్ రావు అర్జీని సమర్పిస్తూ, అనారోగ్య కారణంగా నాకు ఒక కాలు తొలగించారని, సదరం స్లాట్ తీసుకొని సర్టిఫికెట్ తీసుకున్నానన్నారు. తదుపరి తన రెండో కాలు కూడా తొలగించారన్నారు. ప్రస్తుతం ఆరువేల రూపాయల పెన్షన్ తీసుకుంటున్నానని, సదరు వైకల్యమును సదరం సర్టిఫికెట్ తీసుకొనుటకు తిరిగి మరలా స్లాట్ అడగట్లేదని దయచేసి సదరం స్లాట్ రిజిస్టర్ చేయవలసిందిగా కోరుచున్నారు. ఏ. ఆచంట మండలం ఆచంట గ్రామానికి చెందిన కె.సాల్మన్ రాజు అర్జీ సమర్పిస్తూ తనకు 27 సెంట్లు భూమి ఉందని, సదరు భూమికి సంబంధించిన పాస్ బుక్ కూడా ఉందన్నారు. ఇటీవల సర్వేలో 25 సెంట్లు భూమి మాత్రమే వస్తున్నదని, మిగిలిన రెండు సెంట్లు భూమి కనిపించడం లేదని, దయచేసి సర్వే చేసి తగ్గిన రెండు సెంట్లు భూమిని అప్పగించవలసిందిగా కోరుతున్నారు. ఏ. ఆచంట గ్రామానికి చెందిన సాధే కిషోర్ అర్జీని సమర్పిస్తూ తన కుమారుడు ఉదయ్ తేజ్ 6వ తరగతి చదవవలసి ఉందని, తాము కూలి పని చేసుకుంటూ జీవనోపాధి జరుపుకుంటున్నామని, కావున తన కుమారుడను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల. ఎల్ బి చర్ల నర్సాపురం నందు చదువుకొనుటకు అనుమతి మంజూరు చేయాలని కోరారు. పాలకొల్లు మండలం పాలకొల్లు 13వ వార్డుకు చెందిన వానపల్లి జె.జి రామ్ సిద్ధార్థ మానసిక వికలాంగ పింఛను మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు.. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె.ఆర్.ఆర్.సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా కూటమి పాలన: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

రామచంద్రపురం, జూలై 13(శ్రీచక్ర) రాష్ట్రంలో కూటమి పాలన అన్ని వర్గాలకు నచ్చేలా జనాలు మెచ్చేలా సుపరిపాలన సాగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం పట్టణంలోని 10,11 వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారం చేశారు. ఒకపక్క ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం వివరిస్తూనే ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుంటూ మై- టిడిపి యాప్ లో వివరాలు పొందుపరిచారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదా కూటమి ప్రభుత్వం ఏడాది అభివృద్ధి ఎలా ఉంది అంటూ ప్రచారం సాగించారు. కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని పలువురు మంత్రి సుభాష్ కు వివరించారు. ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి కూటమి ప్రభుత్వం అద్వితీయ పాలన అందించి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల మన్ననలు అందుకుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆత్మీయ పలకరింపుల మధ్య సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఆధ్యాంతం కొన సాగించారు. పార్టీ నాయకులతో కలిసి





వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కూటమి పాలనలో ప్రజల మంచి కోసం అందించిన సంక్షేమ పథకాలు, నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, ప్రచార కరపత్రాలు అందించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ప్రజానీకానికి మంత్రి సుభాష్ భరోసా ఇచ్చారు. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెల్లాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన పాలన దిశగా ముందడుగు వేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అనునిత్యం కృషి చేస్తున్నానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని, వచ్చే ఆగస్టు 15 న ఉచిత బస్సు పథకం కూడా ప్రారంభం కానున్నట్లు మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, బూత్, క్లస్టర్ ఇన్చార్జిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండో భూ సేకరణకు బ్రేక్..?

అమరావతి, జూలై 14, అమరావతి రెండో విడత భూ సేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? సీఎం చంద్రబాబు పునరాలోచనలో పడ్డారా? తాత్కాలికంగా వాయిదా వేయడానికి సిద్ధపడ్డారా? క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారా? అమరావతి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జూన్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అమరావతి భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొద్దిరోజులుగా అమరావతి ప్రాంతంలో అదనపు భూముల సేకరణకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే గతం మాదిరిగా అమరావతి రైతుల నుంచి అనుకున్న స్థాయిలో ఆసక్తి మాత్రం కనిపించలేదు. దీంతో తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చింది. డిప్యూటీ సీఎం పవన్ తో పాటు మంత్రుల అభిప్రాయం మేరకు చంద్రబాబు ఈ విషయంలో వెనక్కి తగ్గినట్లు ప్రచారం సాగుతోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త కళ వచ్చింది. ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి యధా స్థానానికి వచ్చింది. అదే సమయంలో గత ఏడాదిగా నిధుల సమీకరణ పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వ హామీతో ప్రపంచ బ్యాంకు తోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల రూపాయల రుణం అందింది. ఇతర మార్గాల్లో సైతం నిధుల సమీకరణ పూర్తయింది. దీంతో టెండర్లు ఖరారు అయ్యాయి. మరో రెండు నెలల్లో వేలాదిమంది ఇంజనీర్ల పర్యవేక్షణలో అహోరాత్రులు పనులు చేయించి అమరావతి నిర్మాణ పనులను కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.అయితే అంతర్జాతీయ నగరాల సరసన అమరావతిని చేర్చాలని చంద్రబాబు సర్కార్ గట్టి సంకల్పంతో ఉంది. అందుకే అదనంగా మరో 35 వేల ఎకరాల భూమిని సేకరించాలని భావించింది. అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు మరికొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రణాళిక వేసుకుంది. ఓ పదివేల ఎకరాల భూమిని ప్రభుత్వం తన వద్ద ఉంచుకోవాలని చూసింది. అయితే ఇది మంచి ఆలోచన అయినా.. అమరావతి రైతుల్లో అనేక రకాల అనుమానాలు ప్రారంభం అయ్యాయి. గత ఐదేళ్ల వైసిపి విధ్వంసాన్ని గుర్తించుకొని.. లేనిపోని ఇబ్బందులు ఎందుకన్నది అమరావతి రైతుల అభిప్రాయం. చంద్రబాబు సమర్థతపై వారికి నమ్మకం ఉన్నా.. ఒకవేళ భవిష్యత్తులో అధికారం మారితే పరిస్థితి ఏంటన్న అనుమానం మాత్రం వారిని వెంటాడుతోంది. అందుకే వారంతా ఈ అదనపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నారు. తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు కొందరు మంత్రులు. అదనపు భూసేకరణకు అమరావతి రైతులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. అదనపు భూసేకరణ పేరుతో లేనిపోని ఇబ్బందులు ఎందుకని అన్నారు. అమరావతి రాజధాని భూ సేకరణకు సంబంధించి మంత్రులు ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడాన్ని కూడా ప్రస్తావించారు. ఇప్పటివరకు అమరావతి రాజధానిని వ్యతిరేకించిన వైసీపీ వర్గాలకు ఇది అవకాశం ఇచ్చినట్టు అవుతుందని కూడా చెప్పుకొచ్చారు. దీంతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జనసేన అధినేత పవన్ మాట్లాడిన సందర్భం కూడా ఇది తొలిసారి. దీనిపై చంద్రబాబు స్పందించారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేసి అమరావతి రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుందామని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరావతిలో అదనపు భూసేకరణకు సంబంధించి ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

# గుడివాడలో రప్పా రప్పా రాజకీయాలు

విజయవాడ, జూలై 14, గుడివాడలో టీడీపీ, వైసీపీ మధ్య రోజంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ , టీడీపీ రెండు ఒకే రోజు నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు పెట్టుకున్నాయి. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పేరుతో వైసీపీ విస్తృత స్థాయి సభ ఏర్పాటు చేసింది. ఏడాది పాలన అయిన సందర్భంగా టీడీపీ కూడా తొలి అడుగు కార్యక్రమం ఏర్పాటు చేసుకుంది. అదే సమయంలో వైసీపీ కార్యక్రమానికి కొడాలి నాని వస్తారన్న ప్రచారం జరిగింది. రప్పా రప్పా నరుకుతామని పేర్ని నాని హెచ్చరించిన వీడియో వైరల్ అయిన సమయంలో.. ఆయన కూడా వస్తారని తెలియడంతో టీడీపీ కార్యకర్తలు.. పెద్ద ఎత్తున గుడివాడలో గుమికూడారు. అదే సమయంలో మాజీమంత్రి కొడాలి నాని, సీఎం చంద్రబాబు బూట్ పాలిష్ చేస్తున్నట్లు నెహ్రూ చౌక్ సెంటర్లో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. కుప్పంలో చంద్రబాబు గెలిస్తే...బూట్ పాలిష్ చేసి కాళ్ళ దగ్గర ఉంటానంటూ కొడాలి నాని చేసిన చాలెంజ్ నిలబెట్టుకోవాలంటూ..గుడివాడ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పేరుతో ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. వైసీపీ నేతలు కూడా మోసం గ్యారంటీ ఫ్లెక్సీలు వేశారు. అయితే వాటిని టీడీపీ కార్యకర్తలు చింపేశారు. ఉద్రిక్త పరిస్థితి ఏర్పడటంతో కొడాలి నాని సమావేశానికి రాలేదు. గుడివాడ వన్ టౌన్ పీఎస్ లో సంతకం చేసి హైదరాబాద్ వెళ్లిపోయారు కొడాలి నాని. ముఖ్యమైన నాయకులు ఎవరూ రాకపోవడంతో.. ద్వితీయ శ్రేణి నేతలతోనే గుడివాడ నియోజకవర్గంలో సమావేశాన్ని పూర్తి చేశారు. రప్పా రప్పా మీతోనే మొదలు పెడుతామని.. కొడాలి నాని ముఖ్య అనుచరుడు మెరుగుమాల కాళీ సమావేశంలో హెచ్చరిచారు. అదే సమయంలో గుడివాడ పట్టణంలోని 19, 20, 23, 24వ వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ంఖూచిఅ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు తో కలిసి కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజలకు వివరించారు. వైసీపీ ముఖ్యనేతలెవరూ గుడివాడ రాకపోవడంతో.. ఉద్రిక్తలు ఘర్షణల వరకూ వెళ్లకుండా ఆగిపోయాయి. ఏపీ మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత పేర్ని నాని ఏపీలో అల్లర్లకు తెరలేపాలని కుట్ర పన్నుతున్నట్లు తెలుస్తోంది. గుడివాడ వివాదంపై పేర్ని నాని ఫోన్ సంభాషణ లీక్ అయ్యింది. గుడివాడ వివాదంతో రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు సృష్టించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు ఆయన మాటల్లో తెలుస్తోంది. గుడివాడ ఘటనను బీసీ మహిళపై జరిగిన దాడిగా చిత్రీకరించాలని, దాడి నారా లోకేశ్?పైకి తోసేద్దామని ఆయన అన్నారు.'గుడివాడలో జడ్పీ ఛైర్?పర్సన్? కారుపై జరిగిన దాడి ఘటనను ఓ బీసీ మహిళపై దాడి అంటూ రాష్ట్రవ్యాప్తంగా మనవాళ్లందరితో కలిసి గోల చేయించాలి. బీసీ గౌడ మహిళ అని అందరూ బయటకొచ్చి చెప్పాలి. పైనుంచి లోకేశ్ చెప్పడంతో గుడివాడ తెదేపా ఎమ్మెల్యే, అతని అనుచరులు చేశారని ప్రచారం చేద్దాంఞ మన వాళ్లందరికీ మన నాయకుడి(జగన్)తో చెప్పిస్తేనే అందరూ గట్టిగా చేస్తారు. మన నాయకుడు చెబితేనే వింటారు. రాష్ట్రవ్యాప్తంగా గట్టిగా కులం పేరుతో ఆందోళనలు చేద్దాం' అని పేర్ని నాని మాట్లాడిన ఫోన్ సంభాషణ తాజాగా లీక్? అయ్యింది. కూటమి ప్రభుత్వానికి, వైకాపా మధ్య జరిగిన గొడవకు కులం రంగు పులిమి వివాదం చేయాలని నాని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. వీడియో కాల్? లీక్? అవడంతో.. ఇదీ పేర్ని నాని నిజ స్వరూపమని కూటమి నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని కుయుక్తులు పన్నుతున్నారని ఫైర్? అవుతున్నారు. నీచమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నేతల్ని చంపాలని పార్టీ కార్యకర్తల్ని రెచ్చగొడుతున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న కొన్ని గంటల్లోనే ఈ వీడియో కాల్? లీక్? అయ్యింది. అంతకుముందు ఆయన ఆయన తమ పార్టీ నేతలకు ప్రత్యర్థులను ఎలా చంపాలో హితబోద చేశారు. "చీకట్లో కన్ను కొట్టి చంపేయాలి .. ఉదయమే వెళ్లి ఏమీ తెలియనట్లుగా పరామర్శించాలని" సూచించారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పేర్ని నాని గతంలో కూడా టీడీపీ నాయకులపై పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

# ఆచి తూచి అడుగులు వేసినా...


తిరుపతి, జూలై 14, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 2014 లో పార్టీ పెట్టినా పార్టీని విస్తరించకపోవడానికి కారణం ప్రధానమైనది నేతలు పార్టీని ఇబ్బందిపెడతారనే. అందుకే ఆయన అన్ని నియోజకవర్గాల్లో ఇబ్బడి ముబ్బడిగా నేతలకు ఇన్ ఛార్జి పదవి ఇచ్చేసి జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నించలేదు. పార్టీ బలపడకపోయినా పరవాలేదు కానీ, నేతల వల్ల పార్టీకి, తనకు వ్యక్తిగతంగా చెడ్డపేరు రాకూడదనే గత పదేళ్ల నుంచి ఆయన ఆచితూచి నేతల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నారు. తనకు నమ్మకమైన నేతలను మాత్రమే నియమించారు. అదీ తనకు సంబంధించిన వారు, దగ్గరగా ఉన్న వారు సిఫార్సు చేసిన వారికి మాత్రమే పదవులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పెట్టి పదేళ్లవుతున్నా జనసేన బలోపేతం పై పవన్ కల్యాణ్ దృష్టి పెట్టడం లేదని, కనీసం ఇన్ ఛార్జులను కూడా నియమించడం లేదని, పదవులను అప్పగించడం లేదన్న విమర్శలను ఆయన పెద్దగా పట్టించుకోరు. లైట్ గానే తీసుకుంటారు. పార్టీ పదవి ఇచ్చిన తర్వాత నేతలు తనకు తెలియకుండా ఏదైనాఅవినీతి ఆరోపణలను ఎదుర్కొన్నా, మరేదైనా కేసులో ఇరుక్కుంటే తన పరువు ప్రజల్లో దెబ్బతింటుందని, అందుకే తక్కువ స్థానాల్లో పోటీ చేసి అయినా పూర్తి స్థాయి విజయం సాధించి అధికారంలోకి రావాలని ఆయన తొలి నుంచి ఆలోచనలో ఉన్నారు. అందులో భాగంగానే గత ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా పొత్తును ప్రకటించి కేవలం 21 నియోజకవర్గాల్లోనే పోటీ చేస్తామని ప్రకటించారు. అప్పుడు కూడా ఆయన విమర్శలు ఎదుర్కొన్నారు. 21 స్థానాలను తీసుకోవడమేంటని, జనసేన కారణంగానే కూటమి ఏర్పడిందని, అందువల్ల ఎక్కువ స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ పై పలువురు కామెంట్స్ చేసినా ఆయన పట్టించుకోలేదు. ఎమ్మెల్యేలు తక్కువగా ఉంటే వారిపై నిఘా పెట్టడంతో పాటు వారి పనితీరును ఎప్పటికప్పుడు గమనించవచ్చని, ఎక్కువ సంఖ్య అయ్యే కొద్దీ సమాచారం తెప్పించుకోవడం కూడా కష్టంగా మారుతుందని, టీడీపీ, వైసీపీలకు పోటీగా జనసేన కూడా తయారవ్వడం మినహా మరొకటి ఉండదని పవన్ కల్యాణ్ చంద్రబాబుపై పెద్దగా ఒత్తిడి తేకుండానే తనకు ఇచ్చిన సీట్లతోనే సరిపుచ్చుకుని వాటన్నింటిలో అభ్యర్థులను గెలిపించుకున్నారు- ఇక ఎమ్మెల్యేల సంగతి అలా ఉంచితే పార్టీ ఇన్ ఛార్జుల విషయంలోనూ చాలా ఆచితూచి వ్యవహరించేవారు. అలాంటిది శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి కోటా వినుత విషయంలో తప్పుడు సమాచారం అందించారని కొందరు నేతలపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వినుత హత్య కేసులో ఇరుక్కుని పార్టీ పరువును దిగజార్చారని, వైసీపీకి విమర్శించడానికి అవకాశాలు కల్పించినట్లయిందని కూడా పవన్ కల్యాణ్ నేతలపై మండి పడినట్లు తెలిసింది. ఇటువంటి వారికి పదవులు ఇచ్చి తప్పు చేశామని కూడా పవన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. అందుకే పవన్ కల్యాణ్ ఇకపై పదవులు ఇచ్చే సమయంలోనూ ట్రాక్ రికార్డు చూసి మరీ ఇచ్చేందుకు మరింతగా అధ్యయనం చేయాలని నేతలకు సూచించినట్లు తెలిసింది.

# త్వరలో పదవుల పండుగ...

గుంటూరు, జూలై 14,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు లేదా ఎల్లుండి పార్టీ నేతలకు గుడ్ న్యూస్ చెప్పే అవకాశముంది. ఈ నెల 15వ తేదీ ఉదయం చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఈలోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఇప్పటికే పలు మార్లు నామినేటెడ్ పోస్టులను ప్రకటించిన చంద్రబాబు మరోసారి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడానికి సిద్ధమవుతున్నారు. రేపు సాయంత్రం నామినేటెడ్ పోస్టుల భర్తీపై ప్రకటన వెలువడే అవకాశముంది. ఇందుకోసం పార్టీ నేతలు కూడా కసరత్తులు చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఈ నెల 15వ తేదీలోగా నామినేటెడ్ పోస్టులకు సంబంధించిన జాబితాను పంపాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా... కేవలం నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పంపిన జాబితా మాత్రమే కాకుండా ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా కార్యకర్తల అభిప్రాయాన్ని కూడా సేకరించి నామినేటెడ్ పదవులను భర్తీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో నామినేటెడ పోస్టులు కూడా మూడు పార్టీలకు పంచేందుకు చంద్రబాబు జాబితాను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిసింది. టీడీపీకి ఇందులో ఎక్కువగా పోస్టులు దక్కనుండగా, ఆ తర్వాత జనసేన పార్టీకి, అనంతరం బీజేపీకి కూడా కొన్ని స్థానాలను కేటాయించ నున్నారు. ఇప్పటికే జనసేన, బీజేపీల నుంచి కూడా నామినేటెడ పోస్టుల కోసం జాబితాను అడగ్గా వారు కొన్ని పేర్లను ఇచ్చినట్లు సమాచారం. గత ఎన్నికల్లో పదవులు దక్కని వారితో పాటు, పార్టీ విజయం కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారని చెబుతున్నారు. అయితే ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి వచ్చి పేర్లను టీడీపీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో జాబితాను వడపోసి చంద్రబాబుకు అందచేసినట్లు సమాచారం. చంద్రబాబు వడపోత పట్టిన తర్వాత రేపు సాయంత్రం లేదా పదిహేనో తేదీ ఉదయం నామినేటెడ్ పోస్టులను ప్రకటించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు ఢిల్లీకి బయలుదేరి వెళ్లే ముందు ఈజాబితాను ప్రకటిస్తారని తెలిసింది. అందుకోసమే ఆయన ముఖ్యమైన నేతల పేర్లు మిస్ కాకుండా పార్టీ విజయం కోసం కష్టపడిన వారందరికీ పదవులు ఇవ్వనున్నారుప్రధా నంగా రాష్ట్రంలో ఉన్న 2028 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, 491 సొసైటీలకు ఛైర్మన్ లతో పాటు 900 దేవాలయాలకు ఛైర్మన్లతో పాటు పాలకవర్గాన్ని కూడా నియమించాలి. మార్కెట్ కమిటీలను కూడా నియమించాల్సి ఉంది. అయితే అన్నింటినీ భర్తీ చేస్తారా? లేక వీటిలోకొన్నింటిని మాత్రమే భర్తీ చేసి మరికొన్నింటిని హోల్డ్ లో పెడతారా? అన్నది మా?రం తెలియరాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తుండటంతో నామినేటెడ్ పోస్టులన్నీ భర్తీ చేసి నేతలకు పదవులు ఇవ్వాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. దీంతో రేపో, మాపో టీడీపీ నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీపికబురు అందించే అవకాశాలున్నాయి.

# ఓటమిపై చర్చలెప్పుడు...

ఒంగోలు, జూలై 14, వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లాల పర్యటనలకు కొద్దిరోజులు విరామం ఇచ్చి నేతలతో సమావేశం అవ్వాలని కోరుతున్నారు. నేతలతో సమావేశమై ముందు గత ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను పూర్తి స్థాయి విశ్లేషించడానికి సమయం వెచ్చించాలని నేతలు సయితం కోరుతున్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ



అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, తీసుకున్న నిర్ణయాలు వంటి వాటిపై గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందన్న దానిపై నేతల నుంచి విడివిడిగా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని కోరుతున్నారు. సమావేశాల్లో తాను చెప్పడమే కాకుండా, తాను చెప్పింది విని నేతలు వెళ్లే పనికి స్వస్తి చెప్పి వారికి మైకు ఇచ్చి మాట్లాడించగలిగితే చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయని సూచిస్తున్నారు పర్యటనలను సక్సెస్ అవుతున్నాయంటే? జగన్ జిల్లాల పర్యటనలు సక్సెస్ అవుతున్నాయంటే అందుకు నేతలు, కార్యకర్తలు కారణం. ఎందుకంటే ఆంక్షలు పెట్టినా నేతలు, కార్యకర్తలు భయపడకుండా రోడ్డుపైకి వస్తున్నారంటున్నారు. అంత ఉత్సాహంతో పనిచేస్తున్న కార్యకర్తలు, నేతలు ఈసారి ఎన్నికలలో ఇచ్చే హామీలతో పాటు అధికారంలోకి వస్తే ఏం చేయాలన్న దానిపై జగన్ నుంచి క్లారిటీ వస్తే మరింత పార్టీకి హైప్ వస్తుందని చెబుతున్నారు. వాలంటీర్ల వ్యవస్థను జగన్ తీసుకు వచ్చి తప్పు చేశానని ఇంత వరకూ ఆయన అనలేదు. పైగా వాలంటీర్లను తొలగించడం అన్యాయమంటూ జగన్ అధికార టీడీపీ పై విమర్శలు చేస్తుండటంతో మళ్లీ అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తెస్తారా? అన్న అనుమానం కార్యకర్తల్లో ఉంది.. వాలంటీర్లు తిరిగి వస్తే తాము పార్టీ కోసం కష్టపడినా ప్రయోజనం ఏముంటుందని పలువురు అప్పుడే ప్రశ్నిస్తున్నారు. అలాగే కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా ఎమ్మెల్యేలను కూడా ప్రజల్లో భాగస్వామ్యులను చేయగలిగేలా జగన్ పనితీరు ఉండాలని వైసీపీ నేతలు కోరుకుంటున్నారు. తమ చేత పంపిణీ చేయిచండంతో పాటు ప్రజలకు తమను దగ్గరకు చేర్చడం వంటి పనులను చేయగలిగితేనే ఈసారి గెలిచినా తగిన గుర్తింపు ఉంటుందని, లేకపోతే 2019 తర్వాత పరిస్థితి తిరిగి పునరావృతమవుతుందని, ఎన్ని లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కి పంపిణీ చేసినా చివరకు ఎన్నికల సమయానికి అది ఏమాత్రం పనిచేయదని కూడా చెబుతున్నార. కార్యకర్తలకు ఈసారి తాను అధికారంలోకి వస్తే పెద్దపీట వేస్తానని, ప్రాధాన్యత ఇస్తానని జగన్ పదే పదే పలు సమావేశాల్లో చెబుతున్నారు. అంతవరకూ బాగానే ఉంది. అధికారంలోకి రాగానే తాము ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కార్యకర్తలకు ఏం చేయగలరన్న దానిపై కూడా క్లారిటీ ఉండాలని క్యాడర్ అభిప్రాయపడుతుంది. ఎమ్మెల్యేలతో పాటు క్యాడర్ ను కూడా సరిగా చూసుకుంటేనే గెలుపు సాధ్యమవుతుందని, ఈ నాలుగేళ్లు కూడా తాను చెప్పిందే విని వెళ్లాలని కాకుండా, వారి నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుని దాని ప్రకారం ముందుకు వెళితే మంచి ఫలితాలు రాబట్టుకోవచ్చని, ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తిని క్యాష్ చేసుకోవచ్చని పలువురు సూచిస్తున్నారు. మరి జగన్ నేతల మాట వింటారా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# సీనియర్లకు మళ్లీ ఆశలు

కాకినాడ, జూలై 14, డీపీ అతిపెద్ద రీజనల్ పార్టీ. పైగా బలహీనవర్గాలకు పెద్దపీట అనే నినాదంతో వచ్చిన ఆ పార్టీ..ఎందరో సామాన్యులను నాయకులుగా తయారు చేసింది. అలా నాలుగున్నర దశాబ్ధాల టీడీపీ పార్టీలో..సీనియర్ మోస్ట్ లీడర్లు చాలా మందే ఉన్నారు. ఐదారుసార్లు మంత్రులుగా పనిచేసిన వారు..ఆరేడు సార్లు గెలిచిన వాళు ..సామాజిక వర్గాల వారీగా, ప్రాంతాల వారీగా సైకిల్ పార్టీకి బలమైన అనుభవమున్న నేతలు ఉన్నారు.అయితే గత ఎన్నికలకు ముందు పార్టీలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని..రాబోయే 40ఏళ్లు పార్టీ స్ట్రాంగ్‌గా నిలబడేలా నాయకత్వాన్ని పటిష్టం చేసుకోవాలనే ఆలోచనతో..చాలామంది జూనియర్లకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఫస్ట్ టైమ్ గెలిచిన ఎమ్మెల్యేలను కూడా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఇప్పుడున్న క్యాబినెట్‌లో 18మంది కొత్త ముఖాలే. అయితే ఈ మధ్య మంత్రుల పనితీరుపై చాలా సీరియస్‌గా ఉన్నారు చంద్రబాబు.పనితీరు బాలేదని ముఖం మీదే చెప్పయడమే కాదు..మంత్రివర్గంలో మార్పులు, చేర్పులకు రెడీ అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే శ్రావణమాసం రాగానే..క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న ఓ పోస్టను భర్తీ చేయడంతో పాటు..నలుగురు, ఐదుగుర్ని తొలగించి వారి స్థానంలో కొత్తవాళ్లను తీసుకుంటారన్న ప్రచారం బయలుదేరింది.పనితీరు బాలేని జూనియర్లను క్యాబినెట్ నుంచి తప్పిస్తారన్న ఊహాగానాలతో..సీనియర్లలో ఆశలు చిగురిస్తున్నాయట. ఉత్తరాంధ్ర టు రాయలసీమ వరకు టీడీపీలో చాలా మంది సీనియర్లు మంత్రి పదవి మీద ఆశలు పెట్టుకున్నారట. అయితే 2024లో బెర్త్ దొరకక కాస్త మౌనంగానే ఉంటూ వస్తున్నారు. జిల్లాలను శాసించే సీనియర్ లీడర్లు కాస్త..సొంత నియోజకవర్గాలకే పరిమితం అవుతూ వస్తున్నారు. అంతేకాదు వైసీపీపై విమర్శల విషయంలో కూడా మంత్రులదే బాధ్యత అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారట.అయితే సీనియర్ల లీడర్లతో అధినాయకత్వం బాగానే ఉంటోంది. మంత్రివర్గంలోకి తీసుకోకపోయినా..పెద్ద పెద్ద పోస్టులు ఇవ్వకపోయినా..పార్టీ కోసమే కొత్త నీరు అన్నట్లుగానే చెబుతూ వస్తోంది. ప్రభుత్వంలో పెద్దగా అనుభవం కలిగినవారు లేకపోవడంతో ధాటిగా విపక్షాల విమర్శలను తిప్పికొట్టలేకపోతున్నారట. ఇప్పుడున్న మంత్రివర్గంలో ఇద్దరు సీనియర్ లీడర్లు రామానాయుడు, పయ్యావుల కేశవ్ పనితీరు మీద మాత్రమే సీఎం సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈసారి విస్తరణలో మళ్లీ సీనియర్లనే తీసుకుంటారని..తమకు అవకాశం దక్కబోతుందని హోప్స్ పెట్టుకుంటున్నారట సీనియర్ టీడీపీ లీడర్లుసబ్జెక్ట్‌పై పట్టుండేవారు.

# గుండెపోటుతో హెచ్‌ఎం మృతి

పాలకొల్లు ,పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఆరట్లకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న ఎస్వీఆర్ మూర్తిరాజు, సోమవారం ఉదయం విధులకు హాజరైన కొంతసేపటికే గుండెపోటుకు గురై మృతి చెందారు.నల్లజర్లలో జరుగుతున్న లీడర్షిప్ ట్రైనింగ్ పేరిట ఎస్ఎల్డీటీ శిక్షణ తరగతులకు ఆయన రీసోర్స్ పర్సన్గా వున్నారు. ట్రైనింగ్ ప్రారంభం రోజునే విషాదం నెలకొంది. రాష్ట్రంలో వివిధ కార్యక్రమాలు యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్, లీడర్షిప్ ట్రైనింగ్ పేరిట ఉపాధ్యాయులకు వరుస కార్యక్రమాలివ్వడంతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పడుతుందని ఉపాధ్యాయ సంఘాల ఆరోపణ. గత ఏడాది ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో జరిగిన ఇదే శిక్షణకు ఇద్దరు రువురు ప్రధానోపాధ్యాయులు బలవడంతో ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది

# కేసులు మీద కేసులు

తిరుపతి, జూలై 14, ప్రభుత్వ అండదండలతో రెచ్చిపోతారా?! విచ్చలవిడిగా కేసులు పెడతారా?! మీరు మాపై కేసు మీద కేసు రాస్తే? మేం తప్పక ఇస్తాం రివర్స్ డోసు అంటున్నారు వైసీపీ నేతలు. చట్టబద్ధంకాని కేసులను చట్టబద్ధంగానే తేల్చుకుంటామంటూ సవాల్ చేస్తున్నారు. ప్రైవేట్ కేసులు వేసి ఓవైపు ప్రభుత్వం, మరోవైపు అధికారుల పని పడతామంటున్నారు?! అసలింతకీ ఈ ప్రైవేట్ కేసులంటే ఏంటి?? వాటి ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?? ఇదే అంశం ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.మాజీ సీఎం జగన్ వరుస పర్యటనలపై రాజకీయ రచ్చ ఏరేంజ్‌లో అయితే నడుస్తోందో? కేసులు కూడా అదే స్థాయిలో నమోదవుతున్నాయి?! అంతకుముందు గుంటూరు, మొన్నామధ్య పల్నాడు, లేటెస్ట్‌గా బంగారుపాళ్యం పర్యటనపైనా కేసులు ఫైల్ అవ్వడం చర్చనీయాంశమైంది. జగన్ పర్యటనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించడంతోపాటు పూర్తిగా ఆంక్షలు ఉల్లంఘిస్తున్నారంటూ కేసులు మీద కేసులు నమోదవుతున్నాయి. వైసీపీ కీలక నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపైనా కేసులు ఫైల్ అయ్యాయి. అంతేకాదు పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో సింగయ్యను జగన్ కారు ఢీకొట్టిందంటూ జగన్‌పైనా కేసు నమోదవ్వడంపై భగ్గుమన్న వైసీపీ నేతలు రివర్స్ ఎటాక్‌కి రెడీ అయిపోయారు.సంబంధం లేని వాళ్లందరిపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు? తప్పు ఎవరిదైనా తమ నేతలపైనే కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహిస్తున్నారు. అలాంటి వాటికి వైసీపీలో భయపడే వాళ్లు ఎవరూ లేరంటూనే? ప్రైవేట్ కేసులతో ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వ అధికారుల పని పడతామంటున్నారు. ఇక కాస్కోండి అంటూ సవాల్ విసురుతున్నారు. తమపై కక్ష కట్టిన ఏ ఒక్కరిని వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.వైసీపీ నేతల మాటలతో అసలీ ప్రైవేట్ కేసులంటే ఏంటి?? అవి వేస్తే ఏమవుతుందన్న అంశంపై చర్చ మొదలైంది తీసుకోనప్పుడు బాధితులు నేరుగా కోర్టులో ప్రైవేటు కంప్లయింట్ తన ఇబ్బందులేంటో చెప్పాల్సి ఉంటుంది. ప్రభుత్వాధికారులు కేసు ఫైల్ చేయలేదో క్లారిటీ కూడా ఇవ్వాలి.



# స్పోర్ట్స్ న్యూస్

## డీఆర్ఎస్ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తిన టీమిండియా మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్

భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్ బాల్ ట్రాకింగ్ టెక్నాలజీ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తారు. లార్డ్స్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో నాల్గో రోజున జో రూట్ ఎల్‌బీడబ్ల్యూ అప్పీల్ నుంచి బయటపడడంతో గవాస్కర్ డీఆర్ఎస్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. వాస్తవానికి మహ్మద్ సిరాజ్ వేసిన బంతి వేయగా రూట్ సరిగా ఆడలేకపోయాడు. బంతి ప్యాడ్లను తాకుతూ వెళ్లింది. సిరాజ్‌తో పాటు ఫీల్డర్ల అప్పీల్‌ను అంపైర్ పాల్



రీఫెల్ అప్పీల్ చేయగా తిరస్కరించారు. ఆ తర్వాత భారత జట్టు డీఆర్ఎస్‌కు వెళ్లింది. డీఆర్ఎస్‌లోనూ అంపైర్ నిర్ణయాన్ని సమర్థించారు. గవాస్కర్ టెక్నిక్‌ను మాత్రమే కాకుండా అంపైర్ పాల్ రీఫెల్ నిర్ణయాన్ని కూడా విమర్శించారు. ఇదంతా ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 38వ ఓవర్‌లో జరిగింది. సిరాజ్ వేసిన బంతికి లోపలికి వెళ్లి రూట్ ప్యాడ్స్‌ను తాకింది. సిరాజ్ అప్పీల్ చేశాడు. స్లిప్‌లో ఉన్న భారత ప్లేయర్స్ అంతా అప్పీల్ చేసినా అంపైర్ అవుట్ ఇవ్వకపోడంతో సిరాజ్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కలిసి డీఆర్ఎస్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. రీప్లేలో రూట్ క్రీజు నుంచి చాలా వరకు బయటకు వచ్చాడని, బంతి లైన్‌లోకి వచ్చిందని తేలింది. ఇంపాక్ట్‌లో లెగ్ స్టంప్ స్పష్టంగా కనిపించింది. దాంతో రూట్ అవుట్ అని భారత ప్లేయర్లు భావించారు. అయితే, బాల్ ట్రాకింగ్‌లో బంతి లెగ్ స్టంప్‌ను తేలికగా తాకినట్లు చూపించింది. అయినా రూట్‌ను నాటౌట్‌గా ప్రకటించారు. దాంతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సిరాజ్ నిరాశకు అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో కామెంటేటర్‌గా ఉన్న గవాస్కర్ సైతం అసంతృప్తిని వెళ్లగక్కారు. బాల్ ట్రాకింగ్ డేటా ఖచ్చితత్వాన్ని ఆయన ప్రశ్నించారు. గవాస్కర్ మాట్లాడుతూ 'బంతి కేవలం లెగ్ స్టంప్‌ను తాకింది అంటున్నారు? ఇది అసాధ్యం. అది నిజంగా లెగ్ స్టంప్‌ను పూర్తిగా గిరాటేసినట్టుంది. ఇలాంటి టెక్నాలజీపై ఎలా నమ్మకం పెట్టుకోవాలి?' అని ప్రశ్నించారు. మంచి విషయం ఏమిటంటే భారత్ రివ్యూ వృథా ఏం కాలేదని.. సిరాజ్ ఖచ్చితంగా వికెట్ తీశాడని.. కానీ, సాంకేతికంగా నిరాశ కలిగిందన్నారు. మాజీ ఇంగ్లిష్ బ్యాట్స్‌మన్ జోనాథన్ ట్రాట్ కూడా డీఆర్ఎస్‌లో ఇచ్చిన నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రీప్లే చూసిన తర్వాత దాన్ని నమ్మలేకపోయానని.. బంతి లెగ్ స్టంప్ లోపలికి తాకిందని నేను అనుకున్నానన్నారు. రియల్ టైమ్‌లో చూసిన తర్వాత, అది మిస్ అయిందని నేను నమ్మలేకపోయానన్నారు. ఆ తర్వాత టీ విరామానికి ముందు వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో రూట్ (40 పరుగులు) బౌల్డ్ అయ్యాడు.

## మ్యాచ్‌లో తడబడినా.. అరుదైన రికార్డు సాధించిన గిల్

లండన్: లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో లక్ష్య చేధనలో భారత్ తడబడుతోంది. 193 పరుగుల విజయలక్ష్యంతో



బరిలోకి దిగిన భారత్ లక్ష్యాన్ని చేరే ప్రయత్నం చేస్తోంది. అయితే మూడో టెస్ట్ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అంతగా రాణించలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 16, రెండో ఇన్నింగ్స్‌లో 6 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. దీంతో ఫ్యాన్స్ నిరాశ చెందారు. అయితే శుభ్‌మాన్ స్వల్పస్కోర్‌కే ఔట్ అయినా.. అరుదైన రికార్డున తన ఖాతాలో వేసుకున్నడు. ఈ సిరీస్‌లో ఓ డబుల్ సెంచరీ, రెండు సెంచరీలతో గిల్ 101.17 సగటుతో 607 పరుగులు చేశాడు. ఇంగ్లండ్‌లో ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలో 23 ఏళ్ల క్రితం రాహుల్ ద్రవిడ్ (607) రికార్డును గిల్ అధిగమించాడు. దీంతో పాటు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని (593) మూడో స్థానానికి వెనక్కి నెట్టేశాడు. కాగా, మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్, భారత్ 387 పరుగుల చేశాయి. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఇంగ్లండ్ 192 పరుగులకు ఆలౌట్ కాగా, 193 పరుగుల లక్ష్య చేధనలో భారత్ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో గెలవాలి అంటే భారత్ మరో 135 పరుగులు చేయాలి. క్రీజ్‌లో కెఎల్ రాహుల్ (33) ఉన్నాడు.

## సిరాజ్ కు ఐసిసి షాక్.. భారీ జరిమానా



లండన్: భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఐసిసి జరిమానా విధించింది. ఐసిసి ప్రవర్తనా నియమావళి లెవల్ 1ని ఉల్లంఘించినట్లు తేలడంతో అతని మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించినట్లు పేర్కొంది. ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2025లో భాగంగా జరుగుతున్న మూడో టెస్టు 4వ రోజు ఓపెనర్ బెన్ డకెట్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. సిరాజ్ బౌలింగ్ భారీ షాట్ కు యత్నించి డకెట్.. బుమ్రాకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ వెళ్తుండగా.. సిరాజ్ అతనిని చూస్తూ.. నోరు పెద్దగా చేసి సంబరాలు జరుపుకున్నాడు. దీంతో సిరాజ్ ప్రవర్తన.. బ్యాట్స్‌మన్‌ను అవమానించేలా ఉందని, ఇది ఐసిసి ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5ని ఉల్లంఘించినట్లు తేలడంతో జరిమానా విధించారు. అంతేకాదు.. క్రమశిక్షణ నియమావళిని తప్పినందుకు సిరాజ్ ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్ కూడా వేశారు. గత 24 నెలల్లో ఇది సిరాజ్ కు రెండవ డీమెరిట్ పాయింట్. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో సిరాజ్ ఖాతాలో డీమెరిట్ పాయింట్ జత చేశారు. కాగా, మ్యాచ్ విషయానికి వస్తే.. భారత్- ఇంగ్లాండ్ జట్లకు ఐదో రోజు కీలకంగా మారింది. ఈ మ్యాచ్ లో గెలవాలంటే భారత్ కు ఇంకో 135 పరుగులు చేయాలి. ఇక, ఇంగ్లాండ్ జట్టు విజయం సాధించాలంటే 6 వికెట్లు పడగొట్టాలి. దీంతో ఐదో రోజు ఆటపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

## సైనా విడాకుల ప్రకటన వేళ.. విదేశాల్లో చిల్ అవుతున్న కశ్యప్..

భారత స్టార్ షెట్లర్లు సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ జంట తమ వివాహ బంధానికి ముగింపు పలికిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని సైనా నెహ్వాల్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు. విడాకుల ప్రకటన వేళ కశ్యప్ తన ఫ్రెండ్స్‌తో విదేశాల్లో చిల్ అవుతున్నారు. సైనా నెహ్వాల్ ఇన్‌స్టాలో విడాకుల ప్రకటనకు ముందు కశ్యప్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టారు. ఫ్రెండ్స్‌తో కలిసి నెదర్లాండ్స్ లో జరిగిన ఓ ఫెస్టివల్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. జులై 11



నుంచి 13 వరకూ నెదర్లాండ్స్‌లోని హిల్వారెన్‌బీక్‌లో అవేకెనింగ్స్ ఫెస్టివల్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్‌తో కలిసి మంచిగా చిల్ అయ్యారు. వారితో ఫెస్టివల్‌ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కశ్యప్ ఇన్‌స్టా స్టోరీస్‌లో పెట్టారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది. పారుపల్లి కశ్యప్ తో విడిపోతున్నట్లు సైనా నెహ్వాల్ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఏడేండ్ల వివాహ బంధానికి, 20 ఏండ్ల స్నేహానికి ముగింపు పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఎంతో ఆలోచించి, చర్చించిన తర్వాత తామిద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పరస్పర అవగాహనతో సహృద్భావ వాతావరణంలో విడాకులు తీసుకుంటున్నామని చెప్పారు. 'జీవితం కొన్నిసార్లు మనల్ని వేర్వేరు మార్గాల్లోకి తీసుకెళ్తుంది. చాలా ఆలోచన, చర్చల తర్వాత కశ్యప్ పారుపల్లి, నేను విడిపోవాలని నిర్ణయించుకున్నాం. మేము మా శాంతి, ఎదుగుదల, స్వస్థతను ఎంచుకుంటున్నాం. కశ్యప్‌తో నాకు ఎన్నో తీపి గుర్తులు ఉన్నాయి. ఇకపై మిత్రులుగా ఉంటాం. మా నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తారని, ప్రైవసీని గౌరవిస్తారని ఆశిస్తున్నాం' అని ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. అయితే, విడాకులపై కశ్యప్ ఇంత వరకూ స్పందించలేదు.

## ఏడు వికెట్లు కోల్పోయిన ఇండియా.. దడపుట్టిస్తున్న ఇంగ్లండ్ బౌలర్లు



లార్డ్స్ : ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడవ టెసు లో.. ఇండియా పీకల్లోతు కష్టాల్లో ఉంది. దాదాపు మ్యాచ్‌ను చేజార్చుకునే స్థితికి చేరుకున్నది. ఇవాళ ఉదయం 58 పరుగుల వద్ద రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన గిల్ సేన.. ఇప్పటి వరకు తొలి సెషన్‌లోనే మూడు కీలకమైన వికెట్లను కోల్పోయింది. పంత్, రాహుల్, సుందర్ ఔటయ్యారు. దీంతో ఇండియా 193 పరుగుల స్వల్ప టార్గెట్‌ను చేరుకోవడం అసాధ్యంగా కనిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఇండియా ఇంకా గెలుపు కోసం 110 రన్స్ చేయాల్సి ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ మూడు, స్టోక్స్ రెండు వికెట్లు తీసుకున్నారు. పంత్‌ను క్లీన్‌బౌల్డ్ చేసిన ఆర్చర్.. ఆ తర్వాత సుందర్‌ను అద్భుతమైన రీతిలో కాటన్‌బోల్డ్ చేశాడు. లార్డ్స్ టెస్టులో ఇవాళే ఆఖరి రోజు. క్రీజ్‌లో నితీశ్ రెడ్డి, జడేజా ఉన్నారు.

## రిషబ్ పంత్, కేఎల్ రాహుల్ ఔట్ ..



లార్డ్స్ : ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడవ టెస్టు ఆఖరి రోజు ఆట రసవత్తరంగా మారింది. 193 రన్స్ టార్గెట్‌తో బ్యాటింగ్ చేస్తున్న ఇండియా.. ఇవాళ ఉదయం కీలకమైన రిషబ్ పంత్, కేఎల్ రాహుల్ వికెట్లను కోల్పోయింది. ఆర్చర్ బౌలింగ్ పంత్ 9 రన్స్ చేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో కేఎల్ రాహుల్ ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. రాహుల్ 389 రన్స్ చేసి నిష్క్రమించాడు. చివరి రోజు ఆటపై రెండు జట్లు పట్టు కోసం ప్రయత్నిస్తున్నాయి. ఇంగ్లండ్ బౌలర్లు.. భారత బ్యాటర్లు .. ఫలితం కోసం ట్రై చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఇండియా 24 ఓవర్లలో 81 రన్స్ చేసి ఆరు వికెట్లను కోల్పోయింది. గెలుపు కోసం ఇంకా ఇండియా 112 రన్స్ చేయాల్సి ఉంది. మరో 4 వికెట్లు తీస్తే ఇంగ్లండ్‌దే విక్టరీ అవుతుంది. ప్రస్తుతం జడేజా, సుందర్ క్రీజ్‌లో ఉన్నారు.

## సిరాజ్‌కు జరిమానా.. మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత



లండన్: ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ కు ఫైన్ వేశారు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడవ టెస్టు.. నాలుగవ రోజును బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత అతను దురుసుగా ప్రవర్తించాడు. ఆ కారణంగా సిరాజ్‌కు మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించారు. అతనికి ఓ డీమెరిట్ పాయింట్ కూడా జోడించారు. లార్డ్స్ టెస్టులో సిరాజ్ నాలుగు వికెట్లు తీసుకున్నాడు. అయితే ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం అతను ఉల్లంఘనకు పాల్పడినట్లు ఐసీసీ పేర్కొన్నది. దురుసు భాష, చర్యలు, సంకేతాలు ఇవ్వడం ఆ రూల్ ప్రకారం నేరం అవుతుంది. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ సమయంలో డకెట్ 12 రన్స్ చేసి ఔటయ్యాడు. మూడవ టెస్టు మ్యాచ్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 193 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా 4 వికెట్లు కోల్పోయి 58 రన్స్ చేసింది. ఇవాళ అయిదో రోజు ఆట కీలకం కానున్నది.

## లార్డ్స్‌లో గెలిస్తే.. ఆ క్రెడిట్ మొత్తం అతనిదే: అనిల్ కుంబ్లే



లండన్: లార్డ్స్ వేదికగా భారత్, ఇంగ్లండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఉత్కంఠగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇరు జట్లు 387 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 192 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అయితే 193 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 58 పరుగులు చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది. అయితే భారత్‌కు విజయం అవకాశాలు ఉన్నాయని మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే అన్నారు. ఒకవేళ అదే జరిగితే ఆ క్రెడిట్ మొత్తం బ్యాట్స్‌మెన్ కెఎల్ రాహుల్‌కి దక్కాలన్నారు. "లార్డ్స్ టెస్టులో రాహుల్ రెండు ఇన్నింగ్స్‌లోనూ ముఖ్యమైన వాడు. అతడి వికెట్ ఇవ్వకుండా ఉంటే చాలు ఇంగ్లండ్‌పై విజయం సాధించవచ్చు. ఐదో రోజు ఆటకి శుభారంభం అందించమే కాదు.. చివరి వరకూ ఉండాలి. జో రూట్‌ల ఆడుతున్న రాహుల్‌కు ఇది ఓ మంచి అవకాశం. క్రిస్ వోక్స్ క్యాచ్ మిస్ చేశాడు. అప్పటి నుంచి రాహుల్ ఇంకా జాగ్రత్తగా ఆడుతున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ ఇలాంటి ఆట తీరే కనబరిచాడు" అని కుంబ్లే అన్నారు. క్లిష్టమైన పిచ్‌పై బ్యాటింగ్ చేస్తున్న కెఎల్ రాహుల్‌కే క్రెడిట్ దక్కుతుందని పేర్కొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం జూలై 15 2025

# వాగస్ నాడి - ఒత్తిడి మరియు ఆందోళన నుండి ఉపశమనానికి ఔషధం! దీన్ని ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంచడం ఎలా?



ఈ రోజుల్లో ఒత్తిడి సర్వసాధారణమైపోయింది. పది గంటల నిరంతర పని సాధారణంగా ఒత్తిడితో కూడుకున్నది. కుటుంబ సమస్య మనిషికి ఒత్తిడిని పెంచుతోంది. విపరీతమైన ఒత్తిడి మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.కొన్నిసార్లు ఒత్తిడి కారణంగా మనలో మనం కోల్పోతాము. కానీ మన ఒత్తిడి మన శరీరంలోని వాగస్ నాడిని ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి. అవును, వాగస్ నాడి అనేది మెదడును శరీరానికి అనుసంధానించే కపాల నాడి. వాగస్ నాడి లేకుండా, మన శరీరం ప్రాథమిక కార్యకలాపాలను కూడా నిర్వహించదు.అందువల్ల అధిక ఒత్తిడి వాగస్ నాడిని ప్రభావితం చేస్తుంది, ఇది అనేక సమస్యలను కలిగిస్తుంది. వాగస్ నాడీ వ్యవస్థ మన శరీరంలో ఒత్తిడి వల్ల కలిగే సమస్యను ఎలా సమతుల్యం చేస్తుంది మరియు ఇది సడలింపు ప్రతిస్పందనను సృష్టించగలదు.ఐతే ఒత్తిడి వల్ల వచ్చే సమస్యను బ్యాలెన్స్ చేసేందుకు సహాయపడే వాగస్ నాడిని ఉత్తేజపరచడం ఎలా..? దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? దానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇదిగో.వాగస్ నాడి అంటే ఏమిటి?వాగస్ నాడి మీ పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ యొక్క ప్రధాన నాడి. ఈ వ్యవస్థ మీ జీర్ణక్రియ, హృదయ స్పందన రేటు మరియు రోగనిరోధక వ్యవస్థ వంటి కొన్ని శరీర విధులను నియంత్రిస్తుంది. ఈ చర్యలు అసంకల్పితంగా ఉంటాయి, అంటే మీరు వాటిని స్పృహతో నియంత్రించలేరు. అది స్వయంచాలకంగా నియంత్రించబడుతుంది.రాత్రుళ్లు నిద్ర పట్టట్లేదా? ఈ పాదాభ్యంగనం చేస్తే గాఢ నిద్రలోకి ఇట్టే జారుకుంటారురాత్రుళ్లు నిద్ర పట్టట్లేదా? ఈ పాదాభ్యంగనం చేస్తే గాఢ నిద్రలోకి ఇట్టే జారుకుంటారుస్ట్రెస్ ఒత్తిడి వాగస్ నాడిని ఎలా ప్రభావితం చేస్తుంది?ఒత్తిడి మరియు వాగస్ నాడి విడదీయరాని విధంగా అనుసంధానించబడి ఉన్నాయి. అవును, దీర్ఘకాలిక ఒత్తిడి వాగస్ నాడిని దెబ్బతీస్తుంది. ఈ విధంగా దెబ్బతింటే మనుషుల్లో ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు వస్తాయి. అలాగే, బలహీనత లేదా వాగస్ నరాల దెబ్బతినడం వల్ల శరీరం వ్యాధులు మరియు ఇన్ఫెక్షన్‌లకు ఎక్కువ అవకాశం కలిగిస్తుంది. ఒత్తిడి మరియు ఆందోళన రెండూ వాగస్ నాడిని ప్రేరేపిస్తాయి. ఆందోళన ఒత్తిడి లక్షణాలను తీవ్రతరం చేస్తుంది మరియు ఒత్తిడి ఆందోళనకు కారణమవుతుంది కాబట్టి, రెండూ పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. వాగస్ నరాల సమస్య అనేక లక్షణాలను కలిగిస్తుంది. ఆరోగ్య సమస్యలలో కడుపు నొప్పి, వాంతులు, వికారం, మైకము లేదా మూర్ఛ వంటివి ఉంటాయి.వెయిట్ లాస్,మజిల్ మాస్, బోన్ స్ట్రెంగ్త్ దేనికైనా ప్రోటీన్ పౌడర్! ప్రోటీన్ పౌడర్ ఇంట్లోనే తయారీ ఖనీలిటవతీ:వెయిట్ లాస్,మజిల్ మాస్, బోన్ స్ట్రెంగ్త్ దేనికైనా ప్రోటీన్ పౌడర్! ప్రోటీన్ పౌడర్ ఇంట్లోనే తయారీమెరుగైన మానసిక ఆరోగ్యం కోసం వాగస్ నాడిని ఉత్తేజపరిచే టాప్ 5 టెక్నిక్‌లు ఏమిటి..?మీ వాగల్ టోన్‌ను పెంచడం వల్ల మీ పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ సక్రియం అవుతుంది. ఇది మిమ్మల్ని శాంతింపజేస్తుంది. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. కాబట్టి మీ వాగస్ నాడిని ఉత్తేజపరిచి మీ మానసిక ఆరోగ్యాన్ని ఎలా అదుపులో ఉంచుకోవాలి..? ఈ సంబంధం కోసం ఇక్కడ



ఐదు పద్ధతులు ఉన్నాయి.హలో లేడీస్, మీలో ఈ లక్షణాలున్నాయా? హార్మోన్ సమస్యే కావొచ్చు, ఈ చిట్కాలు మీకోసమేహలో లేడీస్, మీలో ఈ లక్షణాలున్నాయా? హార్మోన్ సమస్యే కావొచ్చు, ఈ చిట్కాలు మీకోసమేఉదర శ్వాసవాగస్ నరాల యొక్క ఆరోగ్యకరమైన పనితీరును ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన టెక్నిక్ ఏమిటంటే, బొడ్డు నుండి లోతుగా మరియు నెమ్మదిగా శ్వాస తీసుకోవడం. అవును, అలా చేయడం వల్ల ఒత్తిడి నుండి మిమ్మల్ని మీరు దూరం చేసుకోవచ్చు. ఈ శ్వాస పద్ధతిని ప్రతిరోజూ లేదా మీరు ఒత్తిడికి గురైనప్పుడు ఉత్తమంగా చేస్తారు. మీరు ఒత్తిడికి గురైనప్పుడు మీ శ్వాస యొక్క లయపై దృష్టి కేంద్రీకరించినప్పుడు, మీ ఒత్తిడి దూరంగా ఉండవచ్చు. ఎందుకంటే మీ ఆలోచన, దృష్టి శ్వాస మీద కేంద్రీకృతమై ఉంటుంది. బొడ్డు నుండి శ్వాస తీసుకోవడం వల్ల శరీరం నుండి ఏదో కదులుతున్న అనుభూతి కలుగుతుంది.ఆక్యుపంక్చర్ ఆక్యుపంక్చర్ అనేది ఒక సాంప్రదాయ చైనీస్ ఔషధం, ఇది శరీరంలో నొప్పి మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఆక్యుపంక్చర్ చికిత్సలో, అభ్యాసకులు సన్నని, ఘన, లోహ సూదులను శరీరంపై నిర్దిష్ట బిందువులలోకి చొప్పిస్తారు. తరువాత అది తీసివేయబడుతుంది. ఈ చికిత్స తర్వాత నొప్పి, ఆందోళన, మైగ్రేన్ వంటి అనేక వ్యాధులు మాయమవుతాయని అనేక పరిశోధనల ద్వారా తెలిసింది. వాపును తగ్గించడం మరియు రక్త ప్రవాహాన్ని ప్రేరేపించడం ద్వారా, ఈ చికిత్స వాగస్ నరాల పునరుద్ధరణలో కూడా సహాయపడుతుందని చెప్పబడింది. వాగస్ నరాల ఉద్దీపన కోసం ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు ఎందుకంటే ఇది వాగస్ నాడిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.ప్రేగు పనితీరును మెరుగుపరుస్తుందిచాలా పరిశోధనలు గట్ మరియు మెదడు మధ్య సంబంధాన్ని వెల్లడించాయి. మీ గట్ మంచి స్థితిలో లేకుంటే, మీ మానసిక ఆరోగ్యం ఉండకపోవచ్చు. ఎందుకంటే అనారోగ్యకరమైన గట్ మీ మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది కాలేయం మరియు వాగస్ నరాలకి కూడా సంబంధించినది. ఇవన్నీ కలిసి మీ మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. కాబట్టి మీరు వాగస్ నాడిని ఉత్తేజపరచవచ్చు, పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్ మరియు మంచి కొవ్వులు వంటి పోషకమైన ఆహారాలను పుష్కలంగా తినవచ్చు. మీరు ప్రోబయోటిక్ సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు.చల్లని చికిత్సమీరు ఎప్పుడైనా చల్లటి స్నానం చేసారా? గ్రామంలో చాలా మంది చల్లటి స్నానం చేస్తారు. కాబట్టి చల్లటి నీటితో స్నానం చేసే వారికి శుభవార్త. అవును, చల్లని స్నానం చేయడం వల్ల ఆందోళన మరియు ఒత్తిడి తగ్గుతుంది. అలాగే ఈ రకమైన స్నానం వాగస్ నాడిని సక్రియం చేయడానికి సహాయపడుతుంది. మరియు ఆరోగ్యకరమైన మైటోకాండ్రియాకు మద్దతు ఇస్తుంది. మీరు ఆత్రుతగా లేదా ఒత్తిడికి గురైనప్పుడు తలస్నానం చేయకపోవడమే మంచిది. చల్లటి నీళ్లలో ముఖం కడుక్కోవడం వల్ల మీ ఆందోళన మరియు ఒత్తిడి తగ్గుతుంది.వ్యాయామం!ఇటీవలి అధ్యయనం ప్రకారం, రెగ్యులర్ వ్యాయామం లేదా ఏదైనా శారీరక శ్రమ మీ వాగస్ నరాల మీద సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అలాగే, వ్యాయామం మీ హృదయ స్పందన రేటును మెరుగుపరుస్తుంది మరియు వాగస్ నరాల కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది. మీ శ్వాసకోశ మరియు హృదయనాళ వ్యవస్థల మధ్య ఆరోగ్యకరమైన సమతుల్యతను కాపాడుకోవడానికి వ్యాయామం కూడా పారాసింపథెటిక్‌గా ఉంటుంది

# వెయిట్ లాస్,మజిల్ మాస్, బోన్ స్ట్రెంగ్త్ దేనికైనా ప్రోటీన్ పౌడర్! ప్రోటీన్ పౌడర్ ఇంట్లోనే తయారీ



ప్రోటీన్ పౌడర్ గురించి ఈ మధ్యకాలంలో చాలా వింటున్నాము. మొత్తం ఆరోగ్యాన్ని కంట్రోల్లో ఉంచుతుందనే ఈ ప్రోటీన్ పౌడర్ ను సెలబ్రెటీలు, క్రికెటర్లు ఎక్కువగా వాడుతుంటారు. అల్పాహారానికి బదులుగా ప్రోటీన్ పౌడర్ ను రెగ్యులర్ గా తీసుకుంటే బాడీ ఫిట్ గా మరియు ఫిజిక్ స్మార్ట్ గా ఉంటుందనే ఈ ప్రోటీన్ పౌడర్లకు ఆకర్షిలవుతున్నారు.ప్రోటీన్ పౌడర్లు వెనిలా, చాక్లెట్, రోజ్ ఫ్లేవర్ ఇలా వివిధ రకాలుగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వాటి రేట్లు కూడా చాలా ఎక్కువ.వీటిని న్యాచురల్ గా సేంద్రియ పద్ధతుల ద్వారా తయారుచేయబడుతాయి కాబట్టి, వీటి దర కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ మధ్య కాలంలో ప్రోటీన్ పౌడర్ వినియోగించే వినియోగదారుల సంఖ్య క్రమంగా పెరుగుతుంది. ఈ ఖరీదైె ప్రోటీన్ పౌడర్లు సామాన్యులకు కొంచెం కష్టమే. అయితే దీన్ని మనమే స్వయంగా ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు. ఇలా ఇంట్లో తయారుచేసుకుంటే ఆరోగ్యానికి మేలు జరగడంతో పాటు, డబ్బు ఆదా అవుతుంది. కాబట్టి ఇంట్లో ప్రోటీన్ పౌడర్ ఎలా సిద్ధం చేయాలి?ఈ కథనంలో తెలుసుకుందాం..ప్రోటీన్ పౌడర్ అంటే ఏమి?ప్రోటీన్ పౌడర్లు వివిధ రూపాల్లో వస్తాయి. మూడు సాధారణమైనవి పాలవిరుగుడు, సోయా మరియు కేసైన్ ప్రోటీన్. "పాలవిరుగుడు అత్యంత సాధారణంగా ఉపయోగించేది, ఎందుకంటే ఇది నీటిలో కరిగే పాల ప్రోటీన్," పూర్తి ప్రోటీన్లు మానవ ఆహార అవసరాలకు అవసరమైన మొత్తం తొమ్మిది అమైనో ఆమ్లాలను కలిగి ఉంటాయి.ప్రజలు ప్రోటీన్ పౌడర్‌ను తీసుకుంటే ఇది, కండరాలను నిర్మించడంలో సహాయపడటానికి, కండరాల పునరుద్ధరణకు, మొత్తం ఇమ్యూనిటి బూస్టర్, గౌట్ హెల్త్, మెటబాలిక్ రేటు పెంచడానికి మరియు ఆరోగ్యకరమైన బరువు తగ్గడాన్ని ప్రోత్సహించడానికి ఉపయోగించవచ్చు.ప్రోటీన్ పౌడర్ లో కేవలం ప్రోటీన్ మాత్రమే కాకుండా ఫైబర్ కూడా ఉంటుంది. ఈ పౌడర్ కండరాలకు బలాన్ని ఇవ్వడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.రాత్రుళ్లు నిద్ర పట్టట్లేదా? ఈ పాదాభ్యంగనం చేస్తే గాఢ నిద్రలోకి ఇట్టే జారుకుంటారురాత్రుళ్లు నిద్ర పట్టట్లేదా? ఈ పాదాభ్యంగనం చేస్తే గాఢ నిద్రలోకి ఇట్టే జారుకుంటారుప్రోటీన్ పౌడర్ తయారుచేయడానికి కావలసినవి: బాదంపప్పులు కప్పువేరుశెనగల్లు కప్పు ఎండుద్రాక్ష 3 టేబుల్ స్పూన్లు పిస్తాపప్పులు కప్పు ఖర్జూరం 3వాల్ నట్స్ కప్పుజీడిపప్పులు కప్పు మెలోన్ సీడ్స్ కప్పు నువ్వులు 3 టేబుల్ స్పూన్లు ఎండు అత్తి పండ్లను (అత్తి పండ్లను) 3 టేబుల్ స్పూన్లు పొద్దుతిరుగుడు విత్తనాలు 3 టేబుల్ స్పూన్లు అర చెంచా యాలకులు, 1 చెంచా సోంపు,చిటికెడు కుంకుమపువ్వు,1 చెంచా నెయ్యి తీసుకోండి.వాగస్ నాడి – ఒత్తిడి మరియు ఆందోళన నుండి ఉపశమనానికి ఔషధం! దీన్ని ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంచడం ఎలా?వాగస్ నాడి – ఒత్తిడి మరియు ఆందోళన నుండి ఉపశమనానికి ఔషధం! దీన్ని ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంచడం ఎలా? తయారుచేసే విధానం :1) స్టౌ మీద పాన్ పెట్టి అందులో నెయ్యి వేసి వేడిచేయాలి. 2) తర్వాత బాదం, శనగపప్పు, పిస్తా వేసి వేయించాలి. తర్వాత వాటిని ప్లేట్‌లోకి తీసుకుని చల్లారనివ్వాలి. 3) విత్తనాలను తొలగించండి. అత్తి పండ్లను ముక్కలు చేసుకోవాలి. 4) ఇప్పుడు మిక్సీ జార్‌లో బాదం, వేరుశెనగ, పిస్తా, వాల్‌నట్స్, ఖర్జూరం, అంజీర పండ్లను వేసి మెత్తగా పౌడర్ చేసుకోవాలి. 5) ఒకసారి స్పూన్ తో బాగా మిక్స్ చేయండి, మిగిలినవాటిని కూడా జోడించండి.. పొడి మధ్యలో ఒక చెంచాతో ప్రతిదీ కలపండి మరియు మళ్లీ గ్రైండ్ చేయండి. ఇది చక్కటి నునుపైన పొడిని ఇస్తుంది. 6) చివరగా ఈ పొడిని ఒక ప్లేట్‌లో వేసి ఆరనివ్వండి. పూర్తిగా ఆరిన తర్వాత.. గాలి చొరబడని సీసాలో పెట్టుకోవాలి. రోజూ ఒక చెంచా పొడిని ఒక చెంచా వేడి పాలలో కలిపి తాగితే ఆరోగ్యానికి మంచిది.

# హలో లేడీస్, మీలో ఈ లక్షణాలున్నాయా? హార్మోన్ సమస్యే కావొచ్చు, ఈ చిట్కాలు మీకోసమే



మానవ శరీరంలో వివిధ శారీరక ప్రక్రియలను నియంత్రించడంలో హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలో ఎండోక్రైన్ గ్రంథులు హార్మోన్లను ఉత్పత్తి చేస్తాయి. అనేక శారీరక విధులను ఇవి నియంత్రిస్తాయి, సమన్వయం చేస్తాయి. హోమియోస్టాసిస్‌ను నిర్వహించడానికి శరీరం సరైన పనితీరుకు హార్మోన్లు అవసరం. హార్మోన్లలో తలెత్తే లోపాలు, అసమతుల్యత జీవక్రియ లోపాలకు, పునరుత్పత్తి సమస్యలకు, మానసిక రుగ్మతలకు, పెరుగుదల సమస్యలు సహా అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.మానవ శరీరంలో అనేక రకాల హార్మోన్లు ఉంటాయి. దేని పని అది చేస్తూ ఉంటుంది. థైరాయిడ్, అడ్రినల్, ఈస్ట్రోజన్, టెస్టోస్టిరాన్, పిట్యూటరీ, పెప్టైడ్ ఇలా చాలా హార్మోన్లు ఉంటాయి. అయితే ఇందులో ఏ ఒక్క హార్మోన్ ఎక్కువగా విడుదలైనా లేదా తక్కువగా విడుదలైన అది హార్మోన్ అసమతుల్యతకు దారితీస్తుంది. దీని వల్ల అనేక సమస్యలు వస్తాయి. మహిళల్లో హార్మోన్ అసమతుల్యతను ఈ చిట్కాల ద్వారా పరిష్కరించవచ్చు.ఆరోగ్యకరమైన ఆహారం:ఫైబర్, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్ అధికంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ప్రాసెస్ చేయబడిన చక్కెర ఆహారాలను నివారించాలి. ఇది ఇన్సులిన్ స్థాయిలలో అసమతుల్యతకు దారితీస్తుంది.రాత్రుళ్లు నిద్ర పట్టట్లేదా? ఈ పాదాభ్యంగనం చేస్తే గాఢ నిద్రలోకి ఇట్టే జారుకుంటారురాత్రుళు నిద్ర పట్టట్లేదా? ఈ పాదాభ్యంగనం చేస్తే గాఢ నిద్రలోకి ఇట్టే జారుకుంటారుక్రమం తప్పని వ్యాయామం:రెగ్యులర్ శారీరక శ్రమ హార్మోన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చాలా అవసరం. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల నడక లేదా సైక్లింగ్ వంటి వ్యాయామాల వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి.వాగస్ నాడి – ఒత్తిడి మరియు ఆందోళన నుండి ఉపశమనానికి ఔషధం! దీన్ని ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంచడం ఎలా?వాగస్ నాడి – ఒత్తిడి మరియు ఆందోళన నుండి ఉపశమనానికి ఔషధం! దీన్ని ఎల్లప్పుడూ యాక్టివ్‌గా ఉంచడం ఎలా?ఒత్తిడి తగ్గించుకోవాలి:దీర్ఘకాలిక ఒత్తిడి హార్మోన్ స్థాయిలకు అంతరాయం కలిగిస్తుంది. దీని వల్ల మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ధ్యానం, యోగా వల్ల ఒత్తిడి తగ్గించుకోవచ్చు.వెయిట్ లాస్,మజిల్ మాస్, బోన్ స్ట్రెంగ్త్ దేనికైనా ప్రోటీన్ పౌడర్! ప్రోటీన్ పౌడర్ ఇంట్లోనే తయారీ వెయిట్ లాస్,మజిల్ మాస్, బోన్ స్ట్రెంగ్త్ దేనికైనా ప్రోటీన్ పౌడర్! ప్రోటీన్ పౌడర్ ఇంట్లోనే తయారీకంటినిండా నిద్ర:సరిపడా నిద్రలేకపోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. దీని వల్ల హార్మోన్ల సమస్య కూడా తలెత్తుతుంది. ఇది అలసట, మానసిక కల్లలోలం, బరువు పెరగడానికి దారితీస్తుంది. హార్మోన్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటానికి రోజూ సరిపడ నిద్ర పోవాలి.ఆల్కహాల్, కెఫిన్ మితంగా తీసుకోవాలి:ఆల్కహాల్, కెఫిన్ హార్మోన్ స్థాయిలను ప్రభావితం చేస్తాయి. హార్మోన్ల అసమతుల్యతకు దోహదం చేస్తాయి. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి కొన్ని సహజ సప్లిమెంట్లు హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. మందులు:హార్మోన్ల అసమతుల్యత తీవ్రంగా ఉన్నా, ఎక్కువ కాలం నుండి బాధిస్తున్నా వైద్యుల సలహా మేరకు మందులు వాడొచ్చు. ఇందులో గర్భనిరోధక మాత్రలు హార్మోన్ పునఃస్థాపన చికిత్స లేదా ఆహారం లేదా జీవనశైలిలో ఏవైనా మార్పులు చేసే ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవాలి.


హార్మోన్ల అసమతుల్యతకు ఎన్నో కారణాలు ఉండొచ్చు. కాబట్టి ఉత్తమ చికిత్స తీసుకోవాలంటే అసలు కారణం ఏమిటో తెలుసుకోవాలి.మహిళల్లో హార్మోన్ల సమతుల్యత మొత్తం ఆరోగ్యానికి చాలా కీలకం. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం దగ్గరి నుండి క్రమం తప్పకుండా చేసే వ్యాయామం, ఒత్తిడిని తగ్గించడం, తగినంత నిద్ర పోవడం, ఆల్కహాల్ కెఫిన్ వినియోగాన్ని పరిమితం చేయడం, సహజ సప్లిమెంట్లను తీసుకోవడం చాలా ముఖ్యం. హార్మోన్ స్థాయిలను నియంత్రించడం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.




# మీ తలలో తెల్లటి చుండ్రు(వైట్ ఫ్లేక్స్) ఉంటే వెంటనే వేపను ఇలా వాడండి! తగ్గుతుంది!



ఇవి చుండ్రుకు సంబంధించిన సంకేతాలు. తలలో చుండ్రు వంటి తెల్లటి రేకులు ఏర్పడుతాయి. ఇది మీ నెత్తిమీద రాలిపోయే డెడ్ స్కిన్ సెల్స్. ఇప్పటి పరిస్థితుల్లో చిన్న పిల్లల్లో కూడా ఇలాంటి సమస్యలు కనిపిస్తున్నాయి. మీకు చుండ్రు ఉన్నప్పుడు, మీ తల చర్మం పొలుసులుగా లేదా ఎర్రగా కనిపించవచ్చు మరియు దురద లేదా చీకాకుగా అనిపించవచ్చు. ఈ పరిస్థితిలో మీ తలపై గోకడం లేదా రుద్దడం వల్ల తెల్లగా రేకులు లేదా తెల్లటి పొలుసులుగా పైకి కనబడతాయి. చుండ్రు అనేది తలలో డెడ్ స్కిన్ సెల్స్ పొలుసులుగా ఏర్పడే పరిస్థితి. తలలో వచ్చే ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌ను చుండ్రు అంటారు. తలను సరిగా శుభ్రపరుచుకోనప్పుడు, తలకు సరిపడా నూనె రాయకుండా ఎక్కువ రోజులు అలా పొడి జుట్టుతో ఉన్నప్పుడు లేదా నూనెను నిరంతరం వాడుతున్నప్పుడు, తలపై అదనపు నూనె పేరుకుపోయి చుండ్రుకు కారణమవుతుంది. అదేవిధంగా నూనెను వాడకుండా అలాగే వదిలేస్తే దురద, చుండ్రు వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి జుట్టుకు సంబంధించినంత వరకూ నిర్వహణ సక్రమంగా ఉంటేనే చుండ్రు తొలగిపోతుంది. ఎం చుండ్రు – తెల్లటి రేకులు లేదా తెల్లటి పొలుసులు? తలలో మొద దురదగా మొదలై తెల్లని రేకులు లేదా పొలుసులను ఏర్పరుస్తుంది.ఈ తెల్లని పొట్టువంటి పదార్థం బట్టలపై పడవచ్చు. మొదట, చుండ్రు తలపై రేకులుగా ఏర్పడి, ఇది తలలో స్థిరమైన దురదకు కారణమవుతుంది. ఒకేసారి చుండ్రును నివారించలేము. కానీ సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే దానిని ప్రేరేపించే కారకాలను నిరోధించవచ్చు. అదేవిధంగా, తెల్లటి రేకులు కనిపించినప్పుడు ట్రిగ్గర్‌ను నివారించడం చుండ్రును నియంత్రించడంలో సహాయపడుతుంది. మీ తలలో మొటిమలు ఉన్నాయా?మొటిమలు దురదపెడుతున్నాయా? వాటికి కారణాలు, నివారణ ఇక్కడ తెలుసుకోండి! చుండ్రు ఎప్పుడు పెరుగుతుంది? వాతావరణంలో హుముడిటీ ఎక్కువైనప్పుడు చుండ్రు వృద్ధి చెందుతుంది. అధిక తేమ మరియు చెమట కారణంగా ఇది వేసవి మరియు వర్షాకాలంలో ఎక్కువగా కనిపిస్తుంది. అదే సమయంలో, అవి చలికాలంలో కూడా ఎక్కువగా పెరుగుతుంది మరియు తలలో దురద మరియు పొడిగా మారుతాయి. దీన్ని పూర్తిగా నయం చేయలేము కానీ నియంత్రించవచ్చు. చుండ్రు తీవ్రతను తగ్గించవచ్చు. ముఖ్యంగా మీరు ఈ తెల్లటి పొలుసులను చూసినప్పుడు మీరు కొన్ని సహజ నివారణలతో నియంత్రించవచ్చు. ఒత్తైన జుట్టు కావాలా? అయితే ఈ పువ్వును నూనె ఉడికించి రోజూ వాడండి... తలలో తెల్లటి పొలుసులను వదిలించుకోవడానికి వేప సహాయపడుతుందా? తలలో ఎలాంటి సమస్య ఉన్నా వేప శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తూ తలపై అడ్డుపడే రంధ్రాలను క్లియర్ చేస్తుంది. ఇది చుండ్రు నివారణలో ముఖ్యమైన ప్రభావాన్ని చూపుతుంది. జుట్టు ఎక్కువగా రాలుతుందా? అయితే కరివేపాకును ఇలా వాడితే మీ జుట్టు ఒత్తుగా, కాంతివంతంగా పెరుగుతుంది ఏం చేయాలి వేప ఆకులు – ఒక పిడికెడు తీసుకోవాలి. వేప ఆకుల నుండి కాడలను తీసివేసి వాటిని మిక్సీలో వేసి కొద్దిగా నీటితో మెత్తగా చేసి రసాన్ని మాత్రమే తీయండి. వెంట్రుకలను విడదీసి, వేప రసంలో దూదిని ముంచి, తలకు బాగా అప్లై చేయాలి. దాని రసం తల లోపలికి బాగా పడుతుంది. 20 నిమిషాల తర్వాత, షాంపూ లేకుండా సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి. గోరువెచ్చని నీటిని కూడా ఉపయోగించవచ్చు. గమనిక వేపలోని చేదును నివారించడానికి షాంపూ చేయడం మానుకోండి. అప్పుడే చుండ్రుకు కారణమయ్యే తెల్లటి రేకులు పూర్తిగా రాలిపోతాయి.




# 'జూనియర్' శ్రీలీలకి సీనియర్ పారితోషికం..!




కిరీటి రెడ్డి హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ద్వి భాష చిత్రం 'జూనియర్' ఈనెల 18న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా హీరో కిరీటి రెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కావడంతో కన్నడ ప్రేక్షకులతో పాటు, తెలుగు ప్రేక్షకుల్లోనూ 'జూనియర్' సినిమాపై ఆసక్తి నెలకొంది. వందల కోట్ల ఆస్తులు ఉన్న గాలి జనార్ధన్ రెడ్డి తన కొడుకును హీరోగా సొంతంగానే సినిమాను చేయవచ్చు. కానీ ఈ సినిమా నిర్మాణ బాధ్యత ను ప్రముఖ నిర్మాత సాయి కొర్రపాటి కి ఇచ్చారు. తెలుగులో ఈయన పలు సినిమాలను నిర్మించిన విషయం తెల్సిందే. ఈ మధ్య టాలీవుడ్‌కి దూరంగా ఉ ంటున్న సాయి కొర్రపాటి ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమాలో కిరీటి రెడ్డికి జోడీగా హీరోయిన్‌గా నటించిన శ్రీలీల భారీ పారితోషికం అందుకుందనే వార్తలు వస్తున్నాయి. కర్ణాటకకు చెందిన ప్రముఖ మీడియా సంస్థ ఈ సినిమాలో శ్రీలీల నటించినందుకు గాను దాదాపుగా రూ.4 కోట్ల పారితోషికం అందుకుందని తన కథనంలో పేర్కొంది. హీరో కొత్త వాడు కావడంతో శ్రీలీల ఈ స్థాయి పారితోషికంను తీసుకున్నట్లు తెలుస్తోంది. సాధారణంగానే శ్రీలీల స్టార్ హీరోల సినిమాల్లో నటించేందుకు గాను రూ.2 కోట్లకు మించిన పారితోషికం తీసుకుంటుంది. తన స్టార్‌డం పక్కన పెట్టి కొత్త కుర్రాడితో నటిచినందుకు గాను ఆ స్థాయి పారితోషికం తీసుకోవడం తప్పేం లేదు అంటూ కన్నడ సినీ వర్గాల్లోనూ టాక్ వినిపిస్తోంది. 'జూనియర్' సినిమా కన్నడ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ హాజరు అయ్యాడు. ఆయన ఈ సినిమాలోని వైరల్ వయ్యారి పాటకు డాన్స్ వేయడం ద్వారా అభిమానులను ఉర్రూతలూగించాడు. కన్నడంలో జూనియర్‌కి పాజిటివ్ బజ్ ఉంది. ఇప్పటికే అక్కడ అడ్వాన్స్ బుకింగ్ ద్వారా మంచి మొత్తం నమోదు అయిందని సమాచారం అందుతోంది. ఇక తెలుగులో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఎన్టీఆర్ హాజరు అవుతాడనే వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ హాజరుతో ఖచ్చితంగా తెలుగు మార్కెట్‌లోనూ జూనియర్‌కి ఒక్కసారిగా బజ్ క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే శ్రీలీల, కిరీటిల వైరల్ వయ్యారి పాట వల్ల తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. పుష్ప 2 సినిమాలో కిస్సిక్ సాంగ్‌ను చేయడం ద్వారా పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకున్న శ్రీలీల 'జూనియర్' సినిమాలో నటించడం ద్వారా అంచనాలు పెరిగాయి. ఈ సినిమాలో బొమ్మరిలు బ్యూటీ జెనీలియా సైతం కీలక పాత్రలో నటించింది. చాలా కాలం తర్వాత జెనీలియా ఈ సినిమాతో సౌత్‌లో ఎంట్రీ ఇవ్వబోతున్న నేపథ్యంలో ఆమె అభిమానులు జూనియర్ కోసం వెయిట్ చేస్తున్నారు. జెనీలియా సైతం ఈ సినిమాలో నటించినందుకు గాను భారీ పారితోషికం అందుకుందని టాక్ వినిపిస్తుంది. శ్రీలీల మాత్రం జూనియర్ సినిమాకు తన సీనియర్ హీరోయిన్‌ల కంటే ఎక్కువ పారితోషికం అందుకోవడం విశేషం. ఈ సినిమా హిట్ అయితే శ్రీలీల అదే పారితోషికంను స్టార్ హీరోల సినిమాలకు తీసుకున్నా ఆశ్చర్యం లేదు.



# రామ్ మళ్లీ సైలెన్స్ ఏంటి..?

ఉస్తాద్ రామ్ హీరోగా మహేష్ బాబు పి డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో మిస్టర్ బచ్చన్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. సినిమాకు వివేక్ మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఐతే ఈ సినిమా నుంచి రీసెంట్ గా ఒక టీజర్ రాగా అది రామ్ ఫ్యాన్స్ ని మెప్పించింది. ఐతే అసలైతే ఈ సినిమాను జూలై 14న రిలీజ్ చేయాలని అనుకున్నారు. కానీ అది కుదరలేదు. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా రిలీజ్ ఎప్పుడన్నది క్లారిటీ రాలేదు. ఓ పక్క ఆగష్టు 14, ఆ తర్వాత సెప్టెంబర్ థర్డ్ వీక్ రిలీజ్ సినిమాలు ఫిక్స్ అయ్యాయి. ఇంతకీ రామ్ సినిమా ఎప్పుడొస్తుంది. సినిమా అప్డేట్స్ ఎందుకు ఇవ్వట్లేదని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అసలే రామ్ ఈమధ్య వరుస ఫ్లాపులతో కెరీర్ రిస్క్ లో పడ్డాడు. ఇలాంటి టైం లో ఆంధ్రా కింగ్ తాలూకా అంటూ ఒక క్రేజీ టైటిల్ తో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో భాగ్య శ్రీతో తన రొమాన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని తెలుస్తుంది. రామ్ భాగ్య శ్రీ లవ్ స్టోరీ సినిమాకే హైలెట్ అంటున్నారు. భాగ్య శ్రీకి కూడా ఈ సినిమా కెరీర్ బూస్ట్ ఇచ్చే ప్రాజెక్ట్ అవుతుందని అంటున్నారు. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా ఆగష్టులో రిలీజ్ అనుకుంటే మాత్రం ఈపాటికి ప్రమోషన్స్ మొదలు పెట్టేయాలి. అలా కాకుండా సెప్టెంబర్ ఫస్ట్ వీక్ ఐతే మాత్రం కాస్త ఆలోచించుకోవాలి. ఏది ఏమైనా ఈమధ్య స్టార్ సినిమాలు కూడా భారీ ప్రమోషన్స్ చేస్తేనే తప్ప వర్క్ అవుట్ అవ్వలేని పరిస్థితి ఉంది. సో తప్పకుండా రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా ఆడియన్స్ ని ఎంగేజ్ చేయాలంటే సరైన ప్రమోషన్స్ చేయాలి. రామ్ కెరీర్ లో ఫ్లాపుల వల్ల ఫ్యాన్స్ కాస్త అసంతృప్తిగా ఉన్నారు. అందుకే ఈ సినిమాను తప్పకుండా వారి అంచనాలకు తగినట్టుగానే ఉండాలని కష్టపడుతున్నాడట రామ్. యూత్ ఫుల్ సినిమాలతో రామ్ ఎనర్జిటిక్ హిట్లు కొడుతుంటాడు. ఐతే ఆంధ్రా కింగ్ తాలూకా కూడా రామ్ లోని ఎనర్జీని చూపించేలా ఉ ంటుందని అంటున్నారు. తప్పకుండా ఈ సినిమా రామ్ ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుందని చెబుతున్నారు.



# అందాల నడుముతో ఐశ్వర్యం



తమిళ్ మూవీ 'కాదలిల్ సోధపువదు యెప్పాడి'తో 2012లో ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. తమిళనాడులో పుట్టిన ఈ అమ్మడు తమిళ సినిమాలతో పాటు కన్నడ, మలయాళం, తెలుగు సినిమాలను కూడా చేసింది. తెలుగులో ఈ అమ్మడు చేసిన గూఢచారి, భజే వాయు వేగం సినిమాలు మంచి గుర్తింపును తెచ్చి పెట్టాయి. కానీ ఈమె దృష్టి ఎక్కువగా కోలీవుడ్ మీదే ఉంది. ప్రస్తుతం తమిళ్‌లో రెండు సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు త్వరలోనే తెలుగులోనూ సినిమాకు కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. వెండి తెరపై సందడి చేస్తున్న అందాల ఐశ్వర్య మీనన్ సోషల్ మీడియాలోనూ రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఒశ్రీబనీ ఖీవజీట - పవన్ కోసం రంగంలోకి జక్కన్నని దించేస్తున్నారా? ఇన్‌స్టాగ్రామ్‌లో మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు తాజాగా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగానే ఐశ్వర్య మీనన్ ఫోటో షూట్స్ వైరల్ అవుతూ ఉంటాయి. ఇప్పుడు నడుము అందం చూపిస్తూ, నాభి అందాలతో చూపు తిప్పనివ్వకుండా చేస్తున్న ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. క్లీవేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడి ఫోటోలను చూసిన నెటిజన్స్ చాలా మంది ఇంతటి అందగత్తెకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదని, రావాల్సిన గుర్తింపు రావడం లేదు అంటూ చాలా మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఈమె షేర్ చేసిన ఫోటోల్లో ఈ ఫోటోలు బెస్ట్ అని ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో హీరోయిన్స్ అంతా కూడా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటారు. కానీ అతి కొద్ది మంది మాత్రమే అందంతో కట్టిపడేస్తూ ఉంటారు. అలాంటి అందం ఈ అమ్మడిది అనడంలో సందేహం లేదు. ఐశ్వర్య మీనన్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసిన ప్రతి ఫోటో కూడా నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉ ంటుంది. నడుము అందం, నాభి అందం చూపించడంతో పాటు క్లీవేజ్ షో చేయడం మాత్రమే కాకుండా క్యూట్‌గా అందమైన ఫోజ్‌లు ఇవ్వడం వల్ల కూడా ఈ ఫోటోలు నెట్టింట అంతగా వైరల్ అవుతున్నాయి. ఈ రేంజ్ అందంగా ఉండటం వల్లే హిట్స్ పడకున్నా ఈ అమ్మడు ఇండస్ట్రీలో నెట్టుకు వస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కేరళలోని చెందమంగళంకు చెందిన కుటుంబంకు తమిళనాడులోని ఈరోడ్‌లో ఐశ్వర్య మీనన్ జన్మించింది. విద్యాభ్యాసం ఈరోడ్‌లోని వెల్లలార్ మెట్రిక్యులేషన్ లో పూర్తి చేసింది. ఆ తర్వాత ఇంజనీరింగ్‌ను ఎస్‌ఆర్‌ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో చేసింది. ఎంఎస్ రమేష్ దర్శకత్వం వహించిన దశావాలా చిత్రంతో కన్నడ పరిశ్రమలో అడుగు పెట్టింది. ప్రేమ్ సరసన ఆ సినిమాలో నటించింది. ఆ సినిమాలో మానసిక వికలాంగురాలిగా నటించడం ద్వారా విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. ఆపిల్ పెన్నే అనే తమిళ సినిమాలోనూ నటించడం ద్వారా విమర్శకుల ప్రశంసలు పొందింది. ఐశ్వర్య కూతురుగా నటించగా, రోజా ఆ సినిమాలో తల్లి పాత్రలో నటించి మెప్పించారు. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించి సౌత్ ఇండియాలోని అన్ని భాషల ప్రేక్షకులకు సుపరిచితురాలు గా మారింది.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**